
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబ్‌నగర్
శనివారం 19, ఆగస్టు 2017, పేజీలు 20



- వందల ఏళ్లనాటి దృశ్యాలు శాశ్వతం
- నాడు సామాన్యులకు అందుబాటులో లేని వైనం
- నేడు ప్రతి ఒక్కరి చేతిలో సెల్ కెమెరా
- డిజిటల్ రాకతో సులువైన ఫొటోగ్రఫీ
- నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

దృశ్యం పదిలం



మహబూబ్‌నగర్‌లో వీధిదీపాల కాంతులు



ఎద్దుల బండిపై పొలానికి వెళ్తున్న కుటుంబం

సాయం సంధ్య వేళ ఎరుపెక్కిన ఆకాశం.. అస్తమించే వేళ భానుడి అరుణ వర్ణం.. చెరువు నిండా విరబూసిన శ్వేతకమలం.. ప్రకృతి మైమరపించిన క్షణం.. చెరువులో చిట్టి చేతుల చేపల వేట.. మత్స్యకారుల బతుకు బాట.. అరచేతిలో గిరిగిరా బొంగరం ఆట.. ఏదైనా క్షణ కాలం కనిపించే దృశ్యం.. కెమెరాలో బంధిస్తే శాశ్వతం.. ఆ జ్ఞాపకం.. చిరకాలం పదిలం.. నేడు వరల్డ్ ఫొటో గ్రఫీ డే సందర్భంగా 'చిత్ర మాలిక మధ్య పేజీల్లో'..

కృష్ణా జలాల కేటాయింపులో అన్యాయం

- నాగం జనార్దన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నాగం జనార్దన్ రెడ్డి

7

కొలువుల భర్తీకి ఉద్యమిస్తాం

- మూడేళ్లలో 2లక్షల 50వేల ఖాళీలు
- భర్తీచేసింది 15,500మాత్రమే
- 21న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా
- సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

20

డెంగ్యూ .. డేంజర్

- జడలు విప్పుతున్న డెంగ్యూ వ్యాధి
- మూడు నెలల్లోనే 17 పాజిటివ్ కేసులు నమోదు
- జిల్లా కేంద్రంలోనే అత్యధికంగా 13 కేసుల గుర్తింపు
- బాధితుల్లో చిన్నపిల్లలే అధికం
- నిద్రపోతున్న వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం

3



జనరల్ ఆసుపత్రిలో డెంగ్యూ అనుమానిత కేసులు



పాలమూరు శాండ్ పాలసీతో పారదర్శకం


- కలెక్టర్ రొనాల్డ్ రోస్
- ప్రజలకు తక్కువ ధరకే ఇసుక
- ఆన్ లైన్ ద్వారానే బుకింగ్

4

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

మెడికల్ కళాశాల పనులు వేగవంతం చేసేందుకు కృషి..

● టీఎస్ఎంఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాండురంగ విఠల్



మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): జిల్లాకు మంజూరైన ప్రభుత్వ మెడికల్ కళాశాల పనులు వేగవంతం చేసేందుకు కృషి చేయనున్నట్లు టీఎస్ఎంఐడీసీ కార్య నిర్వాహక ఇంజనీర్ పాండురంగ విఠల్ అంటున్నారు. త్వరలోనే ఫౌండేషన్ స్టోన్ వేసి వచ్చే ఏడాది నాటికి పనులు పూర్తి చేస్తామంటున్నారు. స్థానికంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు..

ఎదిరలో ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించి భూమి సర్వే పనులు ఎంతవరకు వచ్చాయి..?

సర్వే పనులు అన్నీ పూర్తయ్యాయి. మొత్తం 50 ఎకరాలలకు సంబంధించి సర్వే చేసి హద్దులు కూడా ఏర్పాటు చేయించాం. ప్రస్తుతం దానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేవు.

కళాశాల మంజూరై రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఫౌండేషన్ స్టోన్ వేయకపోవడానికి గల కారణాలు ఏమిటి..?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మంజూరైన మొట్టమొదటి మెడికల్ కళాశాల ఇది. అయితే సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఫౌండేషన్ స్టోన్ వేయాల్సి ఉంది. ఇందుకు సంబంధించి ప్రజాప్రతినిధులు చర్చలు జరుపుతున్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగానే ఫౌండేషన్ స్టోన్ వేయనున్నారు.

పనులకు సంబంధించి ఎలాంటి ప్రణాళిక రూపొందించారు..?

మొదటి విడత కింద ముందుగా కళాశాల భవనం, సిబ్బందికి సంబంధించిన క్వార్టర్లు, బాలురు, బాలికల హాస్టల్ భవనాలు, కిచెన్, డైనింగ్ హాల్‌ల నిర్మాణాలు చేపడుతున్నాం. ఇందుకు సంబంధించి టెండర్ ప్రక్రియ కూడా పూర్తయ్యింది. పైన పేర్కొన్న నిర్మాణ పనులన్నింటిని త్వరలోనే ప్రారంభిస్తాం.

పనులు ఎప్పటివరకు పూర్తిచేసే అవకాశం ఉంది..?

ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం అడ్మిషన్లు కూడా పూర్తయ్యాయి. అయితే ఈ ఏడాది పనులు ప్రారంభించి వచ్చే ఏడాది జూన్ నాటికి కనీసం కొంతవరకు నిర్మాణాలు పూర్తిచేస్తాం. ప్రస్తుతం జనరల్ ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న భవనాల్లో తృతీయ సంవత్సరం విద్యార్థులను ఉంచి వచ్చే ఏడాది జూన్ లో వచ్చే ప్రథమ సంవత్సరం వారికి కొత్త భవనాలను అందించేందుకు కృషి చేస్తున్నాం.

ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వచ్చినా హాస్టల్ భవన నిర్మాణ పనులు ఇంకా పూర్తి కాలేదు. ఏం చర్యలు తీసుకుంటున్నారు..?

హాస్టల్ భవనాల పనులు పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్‌కు సెప్టెంబర్, అక్టోబర్ వరకు గడువు ఉంది. కానీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు రావడంతో సాధ్యమైనంత వరకు పూర్తిచేసేలా కాంట్రాక్టరుపై ఒత్తిడి తెస్తున్నాం. ఈ నెలాఖరు నాటికి ఎలాగైనా విద్యార్థులకు హాస్టల్ భవనాలు అందిస్తాం.

ఆస్పత్రి ఆవరణలో హోమియో డిస్పెన్సరీ భవనంపై ఐపీ పేషెంట్ల కోసం భవనం నిర్మించేందుకు నిధులు మంజూరైనా ఇప్పటివరకు పనులు ఎందుకు ప్రారంభించడం లేదు..?

హోమియో డిస్పెన్సరీ భవనంపై ఐపీ పేషెంట్ల కోసం ఓ వార్డును నిర్మించేందుకు రూ.25 లక్షల వరకు మంజూరయ్యాయి. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల పనుల్లో జాప్యం జరుగుతోంది. ఆ పనులు కూడా వెంటనే ప్రారంభించి పూర్తి చేయిస్తాం.

గుట్టలు ఎక్కించిన నెట్‌వర్క్

నెట్‌వర్క్ లేకపోవడంతో గుట్టలు ఎక్కి రేషన్ బియ్యం తెచ్చుకోవాల్సి వస్తోంది.. బయోమెట్రిక్ విధానం అమలైన నాటి నుంచి మండలంలోని షేక్‌పల్లిలో ఇదే పరిస్థితి ఉందని ఆ గ్రామస్థులు అంటున్నారు.. శుక్రవారం కూడా వారు బియ్యం కోసం గుట్టెక్కారు.. ● హన్వాడ రిపోర్టర్



చిన్నారి

మీ పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించేందుకు మంచి అవకాశం.. వారు రాణించాలనుకుంటున్న రంగాన్ని గుర్తించడానికి, నైపుణ్యతను, ప్రతిభను వెలికితీసేందుకు ఇది వేదిక అవుతుంది.. పుస్తకాల్లో వేసిన చిత్రాలకు, రాసిన కవితలకు గుర్తింపు రావడం కష్టం.. అందుకే 'ఆంధ్రజ్యోతి' మీకు అద్భుత అవకాశం కల్పిస్తోంది.. పలువురు చిన్నారులు గీసిన చిత్రాలను ఈ వారం ప్రచురిస్తున్నాం.

● మహబూబ్‌నగర్ (విద్యావిభాగం)



స్వాతంత్ర్యం కోసం గాంధీ నిర్వహించిన దండిమార్చ్


కల్యాణ్
గీతం హైస్కూల్
మహబూబ్‌నగర్


నీషాల్, ఉదయ మెమోరియల్ హైస్కూల్, జడ్చర్ల



స్వాతంత్ర్య దినోత్సవం వేడుక దృశ్యం


శిరీష
జడ్పీహెచ్ఎస్,
టంకర

పాఠశాలకు వెళ్తున్న విద్యార్థి బొమ్మ



జాతీయ జెండా


సర్‌నాజ్, ఉదయ మెమోరియల్ స్కూల్, జడ్చర్ల


ప్రవీణ్‌కుమార్ యాదవ్, జడ్పీహెచ్ఎస్, టంకర


కృష్ణుడి బొమ్మ

చిన్నారులూ.. మీ ప్రతిభను తెలియజేయండిలా..

మీలో ఉన్న ప్రతిభను అందరికీ తెలియజేయాలనుందా..? చిత్రలేఖనం, కవితలతో పాటు ఇతర విషయాల్లో ఆసక్తి ఉన్న పదో తరగతిలోపు విద్యార్థులకు ఆంధ్రజ్యోతి ఈ సువర్ణావకాశం కల్పిస్తోంది.. మీరు గీసిన చిత్రం లేదా రాసిన కవిత, మీరు పొందిన ప్రశంసల వివరాలతో పాటు మీ ఫొటో, పేరుతో మా వాట్సప్ నెంబర్‌కు గురువారం లోపు పంపండి.. ప్రతి శనివారం మా పత్రికలోని చిన్నారి శీర్షికలో వాటిని చూసుకోవచ్చు. వాట్సప్ నెంబర్లు : 9550227116, 9441141359

కోరిన కోరికలు తీర్చే వీరాంజనేయుడు

ఆధ్యాత్మికం

చిన్నచింతకుంట : మండల కేంద్రంలోని ఆంజనేయ ఆలయంలో ఉన్న స్వామి వారు వీరాంజనేయ అవతారంలో భక్తుల కోరికలు తీరుస్తున్నాడు. ఆలయ విశేషాలు పూజారి రామాచారి మాటల్లోనే.. స్వామి వారికి దాదాపు 250 ఏళ్ల చరిత్ర ఉంది. ఊకచెట్టువాగులో వదర నీటిలో స్వామి వారు ఒక బండ రూపంలో బోర్లపడి ఉండేవాడు. అదే బండ పైన కొంత మంది చాకలి వాళ్లు బట్టలు ఉతుకే వారు. ఆ సమయంలో వీరాంజనేయస్వామి ఒక భక్తుడి మీదకు వచ్చి పూనకాలతో ఊగుతూ నేను బండను కాదు నాపై బట్టలు ఉతకొద్దు, బోర్లపడిన బండను వెలికి తీసి చూడండీ.. అని చెప్పినట్లు పెద్దలు చెపుతుండేవారు. బోర్ల ఉన్న విగ్రహాన్ని కొంత మంది గ్రామస్థులు తిప్పి చూసే సరికి వీరాంజనేయ స్వామి భారీ విగ్రహం కనిపించిందంట. ఆ విగ్రహాన్ని గ్రామంలోకి తీసుకెళ్లండని, అది ఎక్కడ ఆగితే అక్కడ నన్ను ప్రతిష్ఠించండని పూనకాలతో ఉన్న ఆ భక్తుడు వివరించారంట. దీంతో ఎద్దుల బండిపై స్వామి వారి విగ్రహాన్ని తీసుకొస్తున్న సమయంలో రెండు చక్రాలు విరిగి పోవడంతో ఆ విగ్రహం అక్కడనే నిల్చింది. దీంతో ఆ విగ్రహాన్ని అక్కడే పతిష్ఠించారు. జిల్లాలోనే భారీ రాతీ వీరాంజనేయుడిగా పేరుంది. దాదాపు 9 ఫీట్ల ఎత్తు ఉంటుంది. శ్రావణ మాసం తొలి శనివారం రోజు స్వామి వారికి కుంభాభిషేకం చేసి గ్రామ శివారులోని శ్రీఆంజనేయస్వామి బావి నుంచి నీటిని తీసుకొచ్చి జలాభిషేకం కూడా నిర్వహిస్తారు. నెల రోజుల పాటు ఆలయంలో అఖండ దీపారాధన, ప్రత్యేక భజనలు నిర్వహిస్తారు. ప్రతి ఏడాది కృష్ణాష్టమి రోజు ఉట్లు కొట్టే కార్యక్రమంతో కృష్ణుడిని తొట్లెలో వేసి ఊరేగిస్తారు. హనుమాన్ జయంతి, వినాయకచవితి, సీతారాముల కల్యాణోత్సవం ఈ ఆలయంలో వైభవంగా నిర్వహిస్తారు. చుట్టు పక్కల గ్రామాల వారు స్వామి వారి ఎదుటే వివాహాలు చేసుకోవడానికి ఇష్టపడుతారు.


రామాచారి



ఇంట్లో చోరీ.. కేసు నమోదు

నారాయణపేట టౌన్ : పట్టణంలోని ఓ ఇంట్లో నాల్గు తులాల బంగారం, రూ.40వేలు చోరీ అయినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. గురువారం అర్ధరాత్రి బ్రహ్మణ్‌వాడీలోని మల్లికార్జున్ గౌడ్ ఇంట్లో బంగారం, నగదు చోరీ అయ్యాయి. బాధితుడు ఓ శుభకార్యానికి వెళ్లి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయని, చోరీ జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై మధుసూదన్ గౌడ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఒకరిపై మరొకరి దాడి

నారాయణపేట టౌన్ : స్థానిక పళ్ల కాలనీకి చెందిన సందపోళ్ల నరేష్ అతని స్నేహితులపై ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన లాల్ కోట రాజు, అతని స్నేహితులు దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయమ్మై ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు.

ప్రిన్సిపాల్‌గా ప్రతాప్‌రెడ్డి

నారాయణపేట టౌన్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రతాప్‌రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలను చేపట్టారు. తాండూర్ జూనియర్ కళాశాల నుంచి నారాయణపేటకు బదిలీపై వచ్చారు.

డెంగ్యూ.. డేంజర్

- జడలు విప్పుతున్న డెంగ్యూ వ్యాధి
- మూడు నెలల్లోనే 17 పాజిటివ్ కేసుల నమోదు
- జిల్లా కేంద్రంలోనే అత్యధికంగా 13 కేసుల గుర్తింపు
- బాధితుల్లో చిన్నపిల్లలే అధికం
- నిద్రపోతున్న వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం): ప్రస్తుతం జిల్లాను డేంజర్ డెంగ్యూ జో౯X గా ప్రకటించాల్సిన పరిస్థితి వచ్చింది. జిల్లాలో డెంగ్యూ వ్యాధి జడలు విప్పుతోంది. ఏ ఇంట్లో చూసినా ఎవరో ఒకరు డెంగ్యూ బారిన పడుతున్నారు. గతంలో ఏడాది మొత్తంలో 6నుంచి 10 కేసులు మాత్రమే డెంగ్యూ పాజిటివ్‌గా నిర్ధారణ అవుతుండేవి. కానీ ఒకే నెలలో 10డెంగ్యూ కేసులు నమోదు కావడం ఇదే మొదటి సారి. నమోదైన అన్ని కేసులు జిల్లా కేంద్రంలోనే ఉండడం గమనార్హం. గడచిన మూడు నెలల్లో 17 పాజిటివ్ డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. అయితే చిన్నపిల్లలే ఈ వ్యాధి బారిన పడుతున్నారు. జనరల్ ఆసుపత్రికి వచ్చే 10 మందిలో ఇద్దరికి డెంగ్యూ పాజిటివ్ కేసులు నిర్ధారణ అవుతున్నాయి. ఎక్కడైతే డెంగ్యూ కేసు పాజిటివ్ అని తేలిందో అక్కడ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తగిన సహాయక చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే వైద్య శిబిరాలు కూడా నిర్వహించాల్సి ఉంది. కానీ, జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారయంత్రాంగం నిద్రమత్తులో తూలుతోంది. ఒకే నెలలో 10 పాజిటివ్ కేసులు.. అవి కూడా జిల్లా యంత్రాంగం కొలువుండే జిల్లా కేంద్రంలోనే నమోదైనా వైద్య ఆరోగ్య శాఖ నిమ్మకునీరెత్తినట్లు ఉండడం చూస్తే ప్రజల ఆరోగ్యంపై వారికి ఎంత పట్టింపు ఉన్నదో అర్థమవుతోంది.

● జడలు విప్పుతున్న డెంగ్యూ

జిల్లావ్యాప్తంగా డెంగ్యూ జడలు విప్పుతోంది. ఏ ఇంట్లో చూసినా ఎవరో ఒకరు డెంగ్యూ అనుమానిత కేసులుగా నమోదవుతున్నారు. బాలానగర్, మద్దూరు, కోయిలకొండ, నారాయణపేట, జడ్చర్ల, వంటి ప్రాంతాల్లో ఈ డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. ప్రస్తుతం జనరల్ ఆస్పత్రికి వస్తున్న కేసుల్లో దాదాపు డెంగ్యూ వ్యాధి లక్షణాలతోనే వస్తున్నారు. ప్రధానంగా జిల్లా కేంద్రంలోనే ఈ వ్యాధి తీవ్రస్థాయిలో వ్యాపిస్తోంది. జూ౯X నుంచి ఇప్పటివరకు జనరల్ ఆస్పత్రిలో 208మంది రోగులకు రక్తనమూనాలు సేకరించి పరీక్షలు చేయగా అందులో 17 కేసులు పాజిటివ్ అని తేలింది. నమోదైన కేసుల్లో చాలావరకు జిల్లా కేంద్రంలోనే గుర్తించారు. అయితే జూ౯X , జూలై 7పాజిటివ్ కేసులు నమోదుకాగా, ఆగస్టు 18నాటికి 10కేసులు పాజిటివ్‌గా గుర్తించడం గమనార్హం.



ఎడిస్ ఈజిప్టి దోమ

● జిల్లా కేంద్రంలోనే పాజిటివ్ కేసులు :

డెంగ్యూ పాజిటివ్ కేసులు జిల్లా కేంద్రంలోనే ఎక్కువగా నమోదవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా నమోదైన 17పాజిటివ్ కేసుల్లో జిల్లా కేంద్రానికి చెందిన కేసులు 13ఉన్నాయి. జనరల్ ఆసుపత్రికి డెంగ్యూ లక్షణాలతో వచ్చే బాధితుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఈనెల 18 నాటికి జనరల్ ఆసుపత్రిలోని ఐడీఎస్‌పీ కేంద్రంలో 117మందికి పరీక్షలు చేయగా అందులో 10 కేసులు పాజిటివ్ అని తేలింది. ఆ 10 కేసులన్నీ జిల్లాకేంద్రానికి చెందిన వారు కావడం ఆందోళనకరం. ఇందులో షాషాబ్‌గుట్ట, బాయమ్మతోట, రామయ్యబౌళి, మేనక టాకీస్ ప్రాంతంలోని మస్తూాస్‌నగర్, అంబేడ్కర్ నగర్, శిశక్తినగర్, కృష్ణనగర్ కాలనీలు ఉన్నాయి. ఒక్కటి మాత్రం కోయిలకొండకు చెందినదిగా గుర్తించారు.

● పాజిటివ్ కేసుల్లో పిల్లలే అధికం

ప్రస్తుతం నమోదైన డెంగ్యూ పాజిటివ్ కేసుల్లో చాలా వరకు పిల్లలే ఉన్నారు. జనరల్ ఆసుపత్రిలో చాలా మంది పిల్లలు అనుమానిత డెంగ్యూగా చేరుతున్నారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో పిల్లలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. ఆస్పత్రిలో ఈ మూడు నెలల్లోనే 130మంది పిల్లలు అనుమానిత డెంగ్యు వ్యాధి గ్రస్తులుగా అడ్మిట్ అయ్యారు. పాలమూరు పట్టణంలోని మురికివాడలనుంచే పిల్లలు డెంగ్యూ లక్షణాలతో వస్తున్నారు. వారం రోజుల వరకు చికిత్స చేసి నయం అయిన తర్వాతనే అక్కడి నుంచి డిశ్చార్జి చేస్తున్నారు.

● నిద్రపోతున్న వైద్య ఆరోగ్య శాఖ

డెంగ్యూ వ్యాధిని నియంత్రించడంలో వైద్య ఆరోగ్య శాఖ విఫలమవుతోంది. ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించడం, తీసుకోవలసిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో వ్యాధి తీవ్రంగా వ్యాప్తి చెందుతోంది. వాస్తవానికి ప్రతి పీహెచ౯X సీ పరిధిలో వైద్యాధికారులు, సిబ్బందితో ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలి. అంతేకాకుండా వ్యాధి లక్షణాలు కలిగిన వారిని గుర్తించి సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలి. పాజిటివ్ కేసు అని తేలితే ఆ వ్యక్తి ఇంట్లోనే కాకుండా చుట్టుపక్కల 50ఇండ్లలో పైరత్రమ్ స్ప్రే చేయాలి. ఆంటి లావా ఆపరేష౯X చర్యలు చేపట్టాలి. అంతేకాకుండా మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ శాఖల అధికారుల సమన్వయంతో డెంగ్యూ నివారణ కోసం తగిన చర్యలు చేపట్టాల్సి ఉంది. కానీ, ఇవేవీ క్షేత్రస్థాయిలో జరగడంలేదు. డ్రై డేను పూర్తిగా మరచిపోయారు. ఎక్కడా నిర్వహిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. అంతేకాకుండా వ్యాధులపై అవగాహన కార్యక్రమాల ఊసేలేదు. ఫలితంగా జిల్లాలో డెంగ్యూ వ్యాధి నియంత్రణ కాగితాలకే పరిమితమైంది. అధికారులుసైతం నిద్రమత్తులోతూలుతున్నారు.

● సహాయక చర్యలు చేపడతాం

డెంగ్యూ కేసులు అత్యధికంగా నమోదవుతున్న మాట వాస్తవమే. జిల్లా కేంద్రంలో ఎక్కువగా నమోదవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. మలేరియా విభాగం నుంచి సహాయక చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. సం బంధిత ప్రోగ్రాం అధికారులను అప్రమత్తం చేసి డెంగ్యూ కేసులు నమోదుకాకుండా చూస్తాం.

- డా. హరిశ్చంద్రారెడ్డి,
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

సాగునీటి సాధన కోసం నేటి నుంచి ఉద్యమం

- పీఆర్ఎల్ఐని రెండుగా విభజించాలి
- "కృష్ణాజలాల పంపకంలో పాలమూరుకే ప్రాధాన్యమివ్వాలి"
- 19నుంచి 27వరకు ప్రచారోద్యమం
- టీజేఏసీ, పీఏవీ నాయకులు



మాట్లాడుతున్న టీజేఏసీ చైర్మ౯X జి.రాజేందర్‌రెడ్డి

పాలమూరు: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సాగునీటి సాధనకోసం చేపట్టిన ఉద్యమంలో భాగంగా నేటి నుంచి 27వరకు ప్రచారోద్యమాన్ని చేపడుతున్నట్లు టీజేఏసీ చైర్మ౯X జి.రాజేందర్‌రెడ్డి, పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎం. రాఘవాచారిలు స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీఎ౯X జీవోస్ భవనంలో ఏ ర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పాలమూ రు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండుగా విభజించాలని డిమాండ్ చేశారు. పీఆర్ఎల్ఐ ఫేజ్-1 జూరాల ప్రాజెక్టునుండి సాధించుకున్న ఉత్తర్వులను అమలుచేయాలి. ఫేజ్-2గా శ్రీశైలం నుండి చేపట్టిన పథకాన్ని కల్వకుర్తి పథకంలో భాగం చేయాలి. పాలమూరు పథకంలో నార్లాపూర్ నుండి చేపట్టిన 'డిండి' పథకాన్ని వెంటనే చేపట్టాలి. కల్వకుర్తి, భీమ, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాలను వెంటనే పూర్తి చే యాలి. ఆర్డీఎస్ ద్వారా తెలంగాణ సరిహద్దు దగ్గర 15.9టీఎంసీల నీరు సాధించాలి. అమ్రాబాద్ ఎత్తిపోతల, గట్టు హైలెవల్ కాలువ చేపట్టాలి. నిర్వాసితులకు భూమి, ఇల్లు, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి. తెలంగాణకు కేటాయింపున్న కృష్ణానది నీటిలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు న్యాయమైన వాటా ఇవ్వాలని" డిమాండ్‌తో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రచారోద్యమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. 28న నిరయోజవర్గం కేంద్రాల్లో ధర్నాలు చేపడుతామన్నారు. ఏప్రిల్-2016న ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు సీఎంను కలిసి పీఆర్ఎల్ఐ నుండి డిండిని నీళ్లు తరలిస్తే పాలమూరుకు అన్యాయం అవుతుందని లేఖరాసిన వారే నేడు టీజేఏసీని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఎక్కడికైన వచ్చి చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. స్థలం, తేదీని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు చెబితే వస్తామన్నారు. సీఎంకు మీరు రాసిన లేఖకు కట్టుబడి ఉంటారా....? లేక బహిరంగ చర్చకు వస్తారో తేల్చుకోవాలన్నారు. సమావేశంలో బి.వెంకటస్వా మి, ఆర్.చంద్రానాయక్, కె.బాలకిష౯X పాల్గొన్నారు.

హన్వాడ మండల కార్యదర్శుల నెంబర్లు

గుడ్డి మల్కాపూర్	9581598168
వేపూర్	9505015454
కొత్తపేట్	9441030527
సల్లోనిపల్లి	7842949108
మునిమోక్షం	9505528829
బుద్దారం	9582394810
టంకర	9581598168
పొనగట్టుపల్లి	8106750019

హన్వాడ మండల అధికారుల నంబర్లు

తహసీల్దార్	9000101448
ఎంపీడీఓ	8008901009
ఎస్సై	9490619630
విద్యుత్ శాఖ ఏఈ	9440813462
వ్యవసాయ శాఖ ఏఓ	7288894301
ఏఈ పీఆర్	9440296836
ఎంఈఓ	9441251313
ఆయుర్వేదిక్ డాక్టర్	9440770070
ఏపీఎం	8790990669
ఏపీఓ	7095504061
ఇరిగేషన్ ఏఈ	9494268002
వాటర్‌గ్రిడ్ ఏఈ	7995660183
ఆర్ఎంబీ ఏఈ	9440819271
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660181

గండీడ్ మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	9949995465
తహసీల్దార్	9100901419
ఎంఈఓ	9490501256
ఎస్ఐ	9440627266
వ్యవసాయ అధికారి	7288894664
ఏపీఎం	9177303893
ఏపీఓ	7095505237
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8886332085
ఎఫ్ఎస్ఓ	9490019169

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుత్ ఏఈ	9440813890
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660171
ఆర్అండ్ బీ ఏఈ	9440819260
ఐబీ ఏఈ	9701375933
ఏపీఎం	8790990653

పది యూనిట్లు తీసుకురండి : కలెక్టర్

మహబూబ్‌నగర్ రూరల్ : రాజస్థాన్ గొర్రెలను మొదటగా 10 మంది రైతులను ఎంపిక చేసి వాళ్లకు పంపిణీ చేయాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో రాజస్థాన్ వెళ్లిన బృందంతో కలెక్టర్ రాజస్థాన్ గొర్రెల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జేడీ దుర్గయ్య, ఏడీ రషీద్, డా.శివానందం, జిల్లా గొర్రెల కాపరుల సంఘం చైర్మన్ శాంతన్నయాదవ్, కౌన్సిలర్ వి.లింగమయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

హన్వాడ : ఉత్తమ తహసీల్దార్‌గా అవార్డు పొందిన స్థానిక రెవెన్యూ అధికారి జ్యోతిని శుక్రవారం టీఆర్ఎస్ జిల్లా నాయకులు కృష్ణయ్యగౌడ్ సన్మానించారు. మరిన్ని మంచి సేవలు చేసి మండలాన్ని అన్ని విధాలా తీర్చిదిద్దాలన్నారు. ఆమె అవార్డు పొందడంపై పలువురు మండల నాయకులు కూడా హర్షం వ్యక్తం చేశారు.

కొనసాగుతున్న రెవెన్యూ సర్వే

కిష్టంపల్లి, (హన్వాడ) : భూముల వివరాలు నమోదు చేపట్టే ఇంటింటి భూసర్వే కార్యక్రమం మండలంలో కొనసాగుతుంది. గ్రామ రెవెన్యూ అధికారులు ఇంటింటికి తిరిగి భూముల వివరాలు తెలుసుకొని రికార్డులను సరి చేస్తున్నారు. ఇప్పటికే మండలంలో 50 శాతం సర్వే పూర్తయ్యిందని అధికారులు చెబుతున్నారు. భూ సర్వేతో పాటు ఆధార్, బ్యాంకు అకౌంట్ల వివరాలను కూడా సేకరిస్తున్నారు. శుక్రవారం పలు గ్రామాల్లో వీఆర్ఓలు ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అతికించారు.

'శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలి'

హన్వాడ : శాంతియుత వాతావరణంలో వినాయకచవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలని తహషీల్దార్ జ్యోతి, ఎస్సై రాజేశ్వర్‌గౌడ్, ఎంపీడీఓ నటరాజ్‌లు సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ గ్రామాల ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. డీజేలు ఉపయోగించవద్దని, చందాల పేరుతో బలవంతం చేయవద్దని, అలా చేస్తే కఠినచర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు.

పోస్టర్ విడుదల

హన్వాడ : ఈ నెల 20న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్యవేదిక సదస్సుకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని రూపొందించిన వాల్‌పోస్టర్‌ను జిల్లా రైతు సంఘం కార్యదర్శి వెంకట్రాంరెడ్డి శుక్రవారం స్థానికంగా వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో రాములు, బాలకిష్టయ్య, అంజిలయ్య, చెన్నయ్య, రాములు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు గట్టు చిన్నారాయుడి జాతర ఉత్సవాలు

గండీడ్ : శ్రావణ శనివారం చివరి శనివారం సందర్భంగా మండలంలోని గోవింద్‌పల్లి కొండల్లో వెలసిన గట్టు చిన్నారాయుడి జాతర ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం తెల్లవారుజాము నుంచి స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేకపూజా కార్యక్రమాలు, నైవేద్యాలు, తీర్థ ప్రసాదాల వితరణ, మధ్యాహ్నం అన్నదానం, రాత్రికి రథోత్సవం ఉంటాయన్నారు.

విద్యారంగంలో రాణించాలి : ఎస్సై

గండీడ్ : విద్యార్థులు విద్యా రంగంలో రాణించాలని భవిష్యత్ లో ఉన్నత ఉద్యోగాలు సాధించాలని మహ్మదబాద్ ఎస్సై సత్యనారాయణ అన్నారు. స్థానిక విశ్వభారతి కళాశాలలో శుక్రవారం ప్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సుదర్శన్ రావు, తిరుపతిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి ఉన్నారు.

'సామూహిక సెలవులను ప్రకటించాలి'

గండీడ్ : సీపీఎస్ పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని సెప్టెంబర్ 1న సామూహిక సెలవులను ప్రకటించాలని మండల వీఆర్ఓలు అన్నారు. శుక్రవారం తహసీల్దార్ రాంకోటికి వారు సెలవు పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో మోనిబాబు, రాజు, యాదిలాల్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజ్, నరేందర్‌రెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

పాలమూరు శాండ్ పాలసీతో

పారదర్శకం

- కలెక్టర్ రొనాల్డ్‌రోస్
- ప్రజలకు తక్కువ ధరకే ఇసుక
- ఆన్ లైన్ ద్వారానే బుకింగ్

మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి : "ఆగస్టు 15 నుంచి జిల్లాలో పాలమూరు శాండ్ పాలసీని అమల్లోకి తెచ్చాం. అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్న ఈ విధానం పట్ల ప్రజల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది." అని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ చెప్పారు. శాండ్‌పాలసీని వివరించే నిమిత్తం శుక్రవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ సమావేశ మందిరంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈవిధానం ప్రవేశపెట్టడంతో ఇసుక కావాల్సిన వినియోగదారులు ఎవరూ ఎవరినీ ఆశ్రయించాల్సిన పని లేదని, తమకు అవసరమైన ఇసుకకు సంబంధించి పాలమూరు శాండ్ డాట్‌కామ్ ద్వారా ఆన్ లైన్ లో బుక్‌చేసుకుంటే, వారికి నేరుగా ఇంటివద్దకే ఇసుక వస్తుందని వెల్లడించారు. మీ సేవ కేంద్రాల్లో ఈ ఆన్ లైన్ సదుపాయం అందుబాటులో ఉన్నదని చెప్పారు. వినియోగదారుడు ఆన్ లైన్ లో ఇసుకను బుక్‌చేసుకోగానే, ఆ విషయాన్ని ఆ వినియోగదారునికి అందుబాటులో ఉన్న రీచ్ వద్ద ఉండే రీచ్ అసిస్టెంట్‌కు, అక్కడ సీరియల్‌లో ఉండే రవాణా ట్రాక్టర్ ఓనర్, డ్రైవర్‌కు ఎస్ఎమ్మెస్ వెళుతుందని తెలిపారు. ఇసుకను ఇచ్చేందుకు ఆన్ లైన్ లో అనుమతి మంజూరైన వెంటనే సంబంధిత కొనుగోలుదారు అడ్రస్‌కు నేరుగా ఇసుక ట్రాక్టర్ వచ్చేలా ఈ విధానాన్ని రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఇసుక రవాణాకు నిర్దేశించిన ప్రతి ట్రాక్టర్‌కు జీపీఎస్ ఏర్పాటు చేసినందున, ఇసుక పక్కదారి పట్టే అవకాశమే లేదని స్పష్టం చేశారు. జిల్లాలో స్థానిక అవసరాలకు, స్థానిక వనరుల నుంచి ఇసుకను సరఫరా చేసేందుకు ఈ విధానాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఇప్పటి వరకు ఏడు రీచ్ లను గుర్తించి, ఈ పథకంలో భాగం చేశామని, ప్రతి మండలంలో అవకాశమున్న చోట రీచ్ లను గుర్తించి, ప్రజలకు ఇసుకను సరఫరా చేసేందుకు అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. ఈ విధానం వల్ల ఇసుక రీచ్ లు ఉన్న ప్రతి గ్రామపంచాయతీకి క్యూబిక్‌మీటర్ ఇసుకకు రూ. 100 సీనరేజీ వస్తుందని తెలిపారు. ఈవిధానం అమలయ్యాక గురువారం మొదటిరోజు 158 ట్రాక్టర్ల ఇసుకకు ఆన్ లైన్ లో బుక్కింగ్స్ వచ్చాయని, వారందరికీ ఇసుకను సరఫరా చేశామని, 18వ తేదీ వివరాలు వెల్లడించే సమయానికి 130 బుక్కింగులు వచ్చాయని వెల్లడించారు. ఈ విధానంతో తక్కువ ధరలో ఎక్కువ ఇసుకను వినియోగదారులకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. గరిష్టంగా 60 కిలోమీటర్ల దూరం సరఫరా చేసినా, రూ.4వేలకు మించి ధర లేదని, ఇది వినియోగదారులకు ఎంతో మేలు చేస్తుందని వెల్లడించారు. ఈ పాలసీపై అవగాహన కల్పించేందుకు అన్ని మండలాల్లో సదస్సులు ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. ప్రజలంతా ఈ పాలసీపై అవగాహన పెంచుకొని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో జేసీ శివకుమార్‌నాయుడు, సబ్‌కలెక్టర్ కృష్ణాదిత్య తదితరులున్నారు.

తపాలా ఉద్యోగుల ర్యాలీ

హన్వాడ : తమ సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో తపాలా ఉద్యోగులు శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కొడంగల్, రావులపల్లి, గండీడ్, మహ్మదాబాద్‌తో పాటు పలువురు తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు. మూడ్రోజులుగా ఆల్ ఇండియా లెవల్‌లో సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ర్యాలీగా జిల్లా కేంద్రానికి వెళ్లారు. కార్యక్రమంలో రవికాంత్ , కుద్దూస్, చంద్రయ్య, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్ : తమను రెగ్యులర్ చేయాలని ఆల్‌ఇండియా గ్రామీణ తపాల ఉద్యోగుల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు జి.నర్సింహులు డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా 3వ రోజు పట్టణంలోని మెట్టుగడ్డ తపాలా కార్యాలయంలో వంటవార్పు నిర్వహించారు. అంతకుముందు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉద్యోగులంతా కలిసి మెట్టుగడ్డ నుంచి తపాలా ప్రధాన కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.


హన్వాడలో..


పాలమూరులో..

ఇసుక ఆన్ లైన్ విధానంపై సమావేశం

మహబూబ్‌నగర్ రూరల్ : ఇసుక ఆన్ లైన్ విధానంపై మహబూబ్‌నగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పి.శంకర్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు, ఇతర అవసరాలకు ఇసుక అవసరమున్న వారు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, రోజు ఒక వ్యక్తికి 5ట్రాక్టర్లు ఇసుక ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మొగులప్ప, ఎంపీపీ సావిత్రి, జడ్పీటీసీ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ : ఇసుక కొత్త విధానంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాటరాజ్, ఎస్సై రాజేశ్వర్‌గౌడ్, టీఆర్ఎస్ నాయకులు కృష్ణయ్యగౌడ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కృష్ణయ్యగౌడ్, అధికారులు పాల్గొన్నారు.

గండీడ్ : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులకు, కాంట్రాక్టర్ల యజమానులకు రెవెన్యూ అధికారి రాంకోటి ఇసుక ఆన్ లైన్ విధానంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అవసరమున్నవారే తీసుకోవాలే తప్ప అక్రమంగా తరలించేందుకు మాత్రం ఎక్కడ కూడ వీలులేదన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

'పిల్లలకు ఎంఆర్ టీకాలు వేయించాలి'

గండీడ్ : తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల పిల్లలందరికి మీజిల్స్, రుబెల్లా టికాలను విధిగా వేయించాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. మండలంలోని వెన్నచెడ్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం టీకాలేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ఏఎన్ ఎంలు లక్ష్మి, అరుణలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్, ఇన్‌చార్జి హెచ్ ఎం సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హన్వాడ : మండలంలోని ఇబ్రహీంబాద్, తిరుమలగిరి, నాయినోనిపల్లి తదితర గ్రామాల్లో రుబెల్లా, తట్టు నివారణ కోసం ప్రభుత్వం చేపట్టిన టీకాలను వైద్య సిబ్బంది విద్యార్థులకు వేశారు. వైద్య సిబ్బంది చంద్రశేఖర్‌తో పాటు సూపర్‌వైజర్లు ఆయా గ్రామాల్లో తిరిగి పర్యవేక్షించారు.


వెన్నచెడ్‌లో టీకా వేయిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

సహాయ నిధి చెక్కు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న నిరంజన్‌రెడ్డి

వనపర్తి వ్యవసాయం: సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను గురువారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి అందజేశారు. జిల్లా కేంద్రానికి చెందిన సరిత, రేణుకలు శస్త్ర చికిత్సలు చేయించుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. సరితకు 78వేలు, రేణుకకు 22 వేలు మంజూరు కాగా వారికి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు ప్రేమ్‌నాథ్‌రెడ్డి, కుమార్‌యాదవ్, నారాయణదాస్ కిట్టులు ఉన్నారు.

నిండా నీళ్లు.. మనకు కన్నీళ్లు

- ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులు ఫుల్
- జూరాలలో నీళ్లు నిల్
- నీటి విడుదలపైనే ఆశలు

(ఆంధ్రజ్యోతి,గద్వాల): మహారాష్ట్ర పశ్చిమకనుమల్లో జన్మించిన కృష్ణానది ప్రకాశం బ్యారేజీ నుంచి సముద్రంలో కలుస్తుంది. బ్రహ్మపుత్ర, కృష్ణ ఉపనదులతో పాటు సరస్వతీ, మలప్రభ, గటుప్రభ ఉపనదులతో కృష్ణానది పారుతుంది. మహారాష్ట్రలో వర్షాలు కురవడంతో ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులు నిండాయి. జూరాలకు మాత్రం చుక్కనీరు రాని వైనం నెలకొంది. కర్ణాటకలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా రెండు ప్రాజెక్టుల్లో నీళ్లు నిండడం వల్ల కర్ణాటక రైతాంగానికి ఊరట కలిగింది. కానీ ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి చుక్కనీరు రాకపోవడంతో జూరాలతో పాటు శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు నీరు అందని పరిస్థితి నెలకొంది. ఆల్మట్టి ప్రాజెక్టు ప్రాంతంలో వర్షాలు లేకపోయినా ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నీరు చేరింది. అదనంగా వస్తున్న నీటితో నారాయణపూర్ ప్రాజెక్టు కూడా నిండింది. నారాయణపూర్ ప్రాజెక్టు 37 టీఎంసీలకు గాను ప్రస్తుతం 28 టీఎంసీల నీరు నిల్వ ఉంది. తెలంగాణ ప్రభుత్వం 15టీఎంసీల నీటిని విడుదల చేయాలని కర్నాటక ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసినా వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పై నుంచి ఆశించిన స్థాయిలో వరదనీరు రాకపోవడం వల్లనే నీటిని ఇవ్వలేకపోతున్నామని కర్ణాటక ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు మంచినీటికి ఇబ్బంది పడడంతో పాటు జూరాల కింద సాగవుతున్నటువంటి పంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. వర్షాలు కురవడం కాని, నారాయణపూర్ నుంచి నీరు విడుదల అయితే తప్ప జూరాలకు భవిష్యత్తు లేదు. ఆల్మట్టిలో పూర్తి స్థాయిలో నీరున్నా విడుదల చేయడం లేదు. దీంతో జూరాల కింద ఉన్న రైతాంగం సాగునీటి కోసం కన్నీటితో ఎదురు చూడాల్సిన పరిస్థితులు చోటు చేసుకున్నాయి.



మూసి ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టు గేట్లు

కేఎల్ఐ ప్రధాన కాల్వ
నిర్మాణానికి మార్గం సుగమం

- ఏళ్ల కాలంగా ఉన్న జఠిల సమస్యకు దక్కిన పరిష్కారం
- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తిఅర్బన్: కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రధాన కాల్వ నిర్మాణానికి మార్గం సుగమమైంది. కల్వకుర్తి సమీపంలోని రైతులు డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, శేకర్‌రెడ్డి, పాండుయాదవ్, తిరుపతయ్యయాదవ్ సోదరుల పొలం వద్ద కాల్వ నిర్మాణ పనులు భూసమస్య వల్ల నిలిచిపోయాయి. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం ఆ రైతులతో కాల్వ నిర్మాణ ప్రాధాన్యతను వివరించి, ప్రభుత్వం తగిన విధంగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. నిర్ణీత కాలంలో రైతులకు సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని, రైతులు సైతం సహకరించాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి కోరారు. అందుకు ఆ రైతులు సమ్మతించడంతో ఏళ్ల కాలంగా జఠిలంగా ఉన్న భూ సమస్య పరిష్కారమైంది. దీంతో ప్రధాన కాల్వ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని ఎమ్మెల్సీ తెలిపారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి సెప్టెంబర్ చివరి నాటికి కల్వకుర్తికి సాగునీరు అందించడమే లక్ష్యంగా యుద్ధ ప్రతిపాదికన పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆవంచ వద్ద దుందుభీ నదీపై వంతెన నిర్మాణం పూర్తి కావడంతో మిగతా ప్రధాన కాల్వ నిర్మాణ పనుల్లో ఉన్న సమస్య పరిష్కారమైందన్నారు. కేఎల్ఐ పనులను రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, జూపల్లి కృష్ణారావు, డాక్టర్ లక్ష్మారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు నిరంజన్‌రెడ్డితో పాటు తాను పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. రైతుల సంక్షేమానికి కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, ఎవరు అడ్డుపడ్డ కేఎల్ఐని పూర్తి చేసి తీరుతామని ఎమ్మెల్సీ నారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కృష్ణా నదికి వరద జలాలు రాగానే సెప్టెంబర్‌లో కల్వకుర్తికి సాగునీరు వస్తుందని ఆయన పేర్కొన్నారు. రైతులు అసత్యపు ప్రచారాలను నమ్మరాదని కోరారు. ఎమ్మెల్సీ వెంట టీఆర్‌ఎస్‌ఫ్లోర్ లీడర్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, జెడ్పీటీసీ అశోక్‌రెడ్డి, ఎంపీపీ రామేశ్వరమ్మ, వైస్‌ఎంపీపీ పర్వతాలుగౌడ్, నాయకులు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, గోళి సురేందర్‌రెడ్డి, చింతల రమణారెడ్డి, రమాకాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు బన్నె శ్రీనివాస్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

నెట్ బాల్, త్రోబాల్ పోటీలకు ఎంపిక

నాగర్‌కర్నూల్ అర్బన్: ఉమ్మడి జిల్లాలో నిర్వహించబోయే ఆటల పోటీలకు ఎంపిక నిర్వహిస్తున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యనిర్వహణ కార్యదర్శి కృష్ణ ప్రసాద్ గౌడ్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 22న బాల, బాలికలకు అండర్ 14, అండర్ 17 విభాగాలలో ఎంపిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెట్‌బాల్, త్రోబాల్ క్రీడాకారులు తమ ధ్రువీకరణ పత్రాలతో, బోనఫైడ్ తప్పనిసరిగా తీసుకొని మహబూబ్‌నగర్‌లోని జిల్లా పరిషత్X మైదానానికి చేరుకోవాలని తెలిపారు. అదనపు సమాచారం కోసం 9440546974 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

యావజ్జీవ కారాగార శిక్ష ఖరారు

తాడూరు : మద్యంలో క్రిమిసంహారక మందు కలిపి తాగించిన కేసులో వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్ష నాలుగవ అదనపు న్యాయమూర్తి రాధాదేవి విధించినట్లు నాగర్‌కర్నూల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. వివరాల ప్రకారం తాడూరు మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన శంకరయ్య భార్య బంగారమ్మ అదే గ్రామానికి చెందిన అర్జునయ్య ఇద్దరు కలిసి 2013లో శంకరయ్యకు మద్యంలో క్రిమిసంహారక మందు కలిపి తాగించడంతో ఆయన మృతి చెందాడు. ఈ కేసులో వాదోపవాదాల తదుపరి అర్జునయ్యకు కారాగార శిక్షతో పాటు 2వేల జరిమానా న్యాయమూర్తి విధించినట్లు సీఐ తెలిపారు.

జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిని తొలగించాలి

- కొల్లాపూర్‌లో ఏఐఎస్ఎఫ్, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

కొల్లాపూర్: జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి చేసీన అవినీతి అక్రమాలపై విచారణ జరిపి అతనిని వెంటనే విధుల నుంచి తొలగించాలని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం వేరు వేరుగా సప్తగిరి అక్రమాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్‌లో రెవిన్యూ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. గురువారం ఆంధ్రజ్యోతి దిన పత్రికలో బారులో బాస్ అనే కథనంపై స్పందిస్తు ఏఐఎస్ఎఫ్ తాలూకా ఉపాధ్యాక్షుడు కిరణ్ కుమార్, ఏబీవీపీ భాగ్ కన్వీనర్ మెంట శివకృష్ణ, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు శేఖర్‌లు మాట్లాడుతూ పేద విద్యార్థుల గురుకుల పాఠశాలలకు ముఖ్య అధికారిగా ఉన్న సప్తగిరి గుడ్లు, చికెX సరఫరా చేసే కాంట్రాక్టుల వద్ద కాసులకు కకుర్తిపడి విందులు చేసుకొని విద్యార్థుల కడుపుకొట్టే విధంగా నాసీరకం ఆహార పదార్థాలను ప్రోత్సహించే విధంగా వ్యవరించినందుకు అతనిపై వెంటనే జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యేడల జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. బారులో బాస్ అనే కథనాన్ని ప్రచురించి సప్తగిరి లీలలను వెలుగులోకి తెచ్చిన ఆంధ్రజ్యోతిని విద్యార్థి సంఘాల నాయకులు ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు నవీX, బార్గవ్, రమేష్, కిషోర్, రజనీకాంత్X, లింగస్వామి, శివాజీ, రాంగోపాల్, రవి, హరికృష్ణ పాల్గొన్నారు.



ఆర్ఐకి వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఏడుగురు బెట్టింగ్ రాయుళ్ల అరెస్టు

- రూ. లక్ష రికవరీ
- మరో 15 ఏజెంట్లు, 80 మందిని గుర్తించాం
- డీఎస్పీ బాలకోటి

గద్వాలక్రైం: జోగుళాంబ గద్వాల జిల్లాలో శుక్రవారం ఏడుగురు బెట్టింగ్ నిర్వాహకులను అరెస్టు చేసి వారి నుంచి ఆX లైX ద్వారా రూ.లక్ష రికవరీ చేశామని డీఎస్పీ బాలకోటి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం పట్టణంలోని వేణు అపార్ట్‌మెంట్‌లో క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న సమాచారంతో మొదట నలుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి సమాచారంతో మరో నలుగురు ఏజెంట్లను గతంలో అరెస్టు చేశామన్నారు. తాజాగా శుక్రవారం గద్వాల పట్టణంలో ఏడుగురు ఏజెంట్లయిన చింతరేవులజగ్గు అలియాస్ జగదీశX, సూరి అలియాస్ సురేష్, కూరగాయల నర్సింహా, పూడూరు శేఖర్, తెలుగు పెద్దనర్సింహా, అయిజ కృష్ణ, నాగరాజులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇందులో ప్రధాన నిందితులైన అయిజకు చెందిన రాఘవచారి తరువాత గద్వాలలో ముఖ్య ఏజెంటు జగదీష్, పూడూరు శేఖర్ అన్నారు. వీరి ద్వారా మరో 15 మంది ఏజెంట్లు, 80 మంది ఆడేవారిని గుర్తించామని వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. ఇక్కడి నుండే నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిలో కూడా ఆడతారన్నారు. మొదట గెలిచిన వారికి రూ.4, 5లక్షల వరకు అయితే జగదీష్ ఇస్తాడని, అంతకు మించి రూ.10, 15లక్షలు అయితే అయిజ రాఘవాచారి ఇస్తాడని, అంతకు మించి డబ్బులు గెలిస్తే నెల్లూరుకు చెందిన అశోక్ వర్మ ఇస్తాడని, అంతకు మించి గెలిచిన వారికి శ్రీలంకకు చెందిన వారు పంపుతారన్నారు. గద్వాలలో ఈ క్రికెట్ బెట్టింగుల వల్ల ఎంతో యువత సర్వం కోల్పోయి ఆత్మహత్య పాలవడం జరిగిందన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు గద్వాల జిల్లాలో బెట్టింగులు లేకుండా చూడడమే తమ బాధ్యత అని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ శ్రీనివాస్, తదితరులుఉన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

సినిమా గ్రేడ్
వెంకటరమణ: లై
దేవి : జయ జానకి నాయక
రాఘవేంద్ర : నేనేరాజు నేనేమంత్రి
శ్రీనివాస : ఫిదా

సజావుగా భూసేకరణ ప్రక్రియ

● మహబూబ్‌నగర్ ఆర్డీవో లక్ష్మీనారాయణ

జడ్చర్ల: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా జడ్చర్ల మండలంలో నిర్మిస్తున్న ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి చేసడుతున్న భూసేకరణ ప్రక్రియ సజావుగా సాగుతోందని మహబూబ్‌నగర్ ఆర్డీవో లక్ష్మీనారాయణ తెలిపా రు. జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయంలో భూసేకరణ ప్రక్రియకు సంబంధించిన రికార్డులను శుక్రవారం పరిశీలించారు. మాట్లాడు తూ భూసేకరణ పారదర్శకంగా పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఉదండాపూర్, వల్లూరు గ్రామాలలో భూసేకరణ ప్రక్రియ పనులు చురుగ్గా సాగుతున్నాయని, రైతులే స్వచ్ఛందంగా భూములు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. వల్లూరులో 418 మంది రైతులతో 1120 ఎకరాలను, ఉదండాపూర్‌లో 418 మంది రైతులతో 1105 ఎకరాలు సేకరించే ప్రక్రియ పూర్తయ్యిందని వివరించారు. ప్రభుత్వ సూచన మేరకు నిర్వాసితులకు ఎకరాకు రూ.5.50లక్షల నుంచి రూ.6.50లక్షల వరకు పరిహారం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల తహసీల్దార్ లక్ష్మీనారాయణ ఉన్నారు.


జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీఓ లక్ష్మీనారాయణ

● ఇంటర్వ్యూ

రూ.65 లక్షలతో పనులు



బాలానగర్: బాలానగర్ మండల పరిధిలోని నందారం గ్రామంలో సుమారు రూ. 65 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని ఆధర్శ గ్రామంగా తీర్చిది ద్దాడానికి తనవంతు కృషి చేస్తానని నందారం సర్పంచX హరిత పేర్కొ న్నారు. శుక్రవారం ఆమె ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.

సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటికి, ఇప్పటికి ప్రస్తుతం గ్రామ పరిస్థితి ఎలా ఉంది?

నందారం గ్రామం నాలుగు సంవత్సరాల క్రితం ఓ సాధారణ గ్రామంగా ఉండేది. నేను సర్పంచX గా బాద్యతలు స్వీక రించాక వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. ప్రస్తుతం గ్రామం మండ లంలోని అన్నిగ్రామాల కన్న అభివృ ద్ధిలో ముందుంది.

గ్రామంలో చేపట్టిన ముఖ్యమైన అభివృద్ధికార్యక్రమాలు ఏమిటి?

బాధ్యతలు స్వీకరించాక గ్రామంలో సుమారు రూ. 20 లక్షలతో సీసీరోడ్లు నిర్మించాం. మరో రూ.15 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టాం.

తాగునీటి కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టారు.

గ్రామంలోని ప్రజలకు తాగునీటి సధుపాయం కల్పించడానికి సుమారు రూ. 6 లక్షలతో నాలుగు బోర్లు, పైపులైన్లు, ఇతర కార్యక్రమాలు చేపట్టా. దాతల సహకారంతో రూ.6 లక్షలు వెచ్చించి ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశాము.

గ్రామాభివృద్ధికి వ్యక్తిగతంగా మీరు తీసుకున్న ప్రత్యేక కార్యక్రమాలు?

వ్యక్తిగతంగా రూ.25 లక్షల విలువ కలిగిన నా సొంతభూమిని రోడ్డు నిర్మాణం కోసం గ్రామానికి విరాళంగా ఇచ్చాను. ప్రజల్లో ఆధ్యాత్మిక భావాలను పెంపొందించేందుకు దాతల సహకారంతో రూ. 26 లక్షలు వెచ్చించి నూతనంగా శివాలయం నిర్మించాము. గామంలో పచ్చదనం పెంపొందించడానికి పెద్ద ఎత్తున మొక్కలు నాటించాను. గ్రామంలో స్వచ్ఛ భారతX లో ప్రతికుటుంబానికి వ్యక్తి గత మరుగు దొడ్లను నిర్మించాం. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి శాయ శక్తుల ప్రయత్నిస్తున్నాను.

27 తేదీ వరకు ప్రజాచైతన్య యాత్ర : మల్లురవి

ఉదండాపూర్ రిజర్వాయర్ ముంపువాసులకు బాసటగా కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్షాలు, జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి 27వ వరకు ముంపు గ్రామాలలో ప్రజా చైతన్య యాత్ర చేపడుతున్నట్లు టీపీసీసీ ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మల్లురవి వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని బంగారుమైసమ్మ బోనాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఉదండాపూర్ రిజర్వాయర్ సామర్థ్యంను 16టీఎంసీల నుంచి 8 టీఎంసీలకు తగ్గించాలని, సరైన పరిహారం అందించాలనే డిమాండ్‌తో ఈ యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. 28న జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాలమూరు-ఎత్తిపోతల పథకానికి రీడిజైన్‌ల పేరుతో కాలం గడుపుతున్నారని, అందుకు కాంగ్రెస్ పార్టీ కారణమం టూ ఆరోపణలు చేయడం వారి అవి వేకమన్నారు. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో పోలీసుల పరిపాలన సాగుతోందని ఆరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిత్యానందం, రేణుక, లత, రఫీక్, నందకిశోర్ తదితరులున్నారు.

హత్యపై పోలీసుల విచారణ

మిడ్జిల్: మండలంలోని కొత్తూర్‌కి చెందిన ఆంజనేయులు ఈ నెల 14న హత్యకు గురైయ్యాడు. ఇదే విషయంపై జడ్చర్ల సీఐ రవిందర్‌రెడ్డి, ఎస్సై ఆవుల సైదులు శుక్రవారం గ్రామంలోని విచారణ చేపట్టారు. హత్యకు సంబంధించిన వివారాలను పూర్తి స్థాయిలో పరిశీలిస్తానమన్నారు.

'పరీక్షలకు సిద్ధం చేయాలి'

జడ్చర్ల: ఎన్‌ఐవోఎస్ పరీక్షలకు అన్ని గ్రామపంచాయతీలలో సిద్ధం చేయాలని సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ దామోదర్ సూచించారు.

అన్ని వర్గాల శ్రేయస్సుకే... టీమాస్ ఫోరం

జడ్చర్ల: అన్ని వర్గాల శ్రేయస్సుకోసమే టీమాస్ ఫోరం ఏర్పాటు అవుతుందని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు రాములు అన్నారు. జడ్చర్లలోని టీఓన్జీవో భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత, సామాజిక, కార్మిక, ప్రజాసంఘాలు టీమాస్ ఫోరానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. అణగారిన ప్రజల పక్షాన, సామాజిక అంశాలపై పోరాటం చేసేందుకే టీమాస్ ఫక్షరం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు దీప్లానాయక్, జగన్, నాగరాజు, లక్ష్మయ్య, శంకర్, కృష్ణయాదవ్, వెంకటేశ్, అంజనమ్మ, ప్రభావతి, లక్ష్మీ, శ్రీనివాస్, సుధాకర్, గద్దశ్రీను, నిరంజన్, బాలవర్దన్‌గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జడ్చర్ల విద్యార్థులు

జడ్చర్ల: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన కిక్ బాక్సింగ్ పోటీలలో పాల్గొన్న జడ్చర్ల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారనరి న్యూమాంక్స్ కుంగ్‌ఫూ రాష్ట్ర చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ తాజొద్దీన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అండర్ 14 విభాగంలో జాహ్నవి, లక్ష్మీనరసింహులు ఈ పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను కరాటే మాస్టర్‌లు తరుణ్, శ్రీకాంత్, చెన్నయ్య, ఉస్మాన్, ఖాజామైనొద్దీన్, గోవర్దన్, అంజి, మల్లేష్, శివకుమార్, వరుణ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

మిడ్జిల్: వర్షాబావ పరిస్థితుల వల్ల ఎండిపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బీకేఎస్ రాష్ట్రవ్యవసాయ మార్కెటింగ్ కన్వీనర్ కరకాల కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వాడ్యాల, మిడ్జిల్‌లోని ఎండిన పంటలను బీకేఎస్ నాయకులు రైతులతో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యలయం ముందు రైతులతో కలిసి దర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీకేఎస్ నాయకులు, రైతులు దామోదార్‌రెడ్డి, అల్వాల్‌రెడ్డి, తిరుపతి, రమేష్‌గౌడ్, శ్రీనివాసులు, బాలస్వామి, జంగయ్యలతో పాటు తదితరులున్నారు.

ఎండిన పంటలపై సర్వే చేపట్టి పరిహారం ఇవ్వాలి


మొక్కజొన్నను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

జడ్చర్ల: వర్షాలు లేక ఎండిపోయిన పంటలపై సర్వే చేపించి నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టీటీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ డిమాండ్ చేసారు. మండలంలోని లింగంపేట తదితర గ్రామాలలో ఎండిపోయిన మొక్కజొన్న పంటలను శుక్రవారం పరిశీలించారు. మొక్కజొన్న పంటలతో పాటు మిగిలిన పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కో రైతుతో మాట్లాడుతూ వేసిన పంటలు, పెట్టుబడుల అంశంపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడకపోవడంతో రైతులు వేసిన పంటలు ఎండిపోయాయని, ఎండిన పంటలతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కరాటేశ్రీను, కూనయాదయ్య, పార్శి వెంకటేశ్, వెంకటేశ్‌గౌడ్, శ్రీను, వెంకటయ్య, సుల్తాన్, గోపాల్, చారి, కృష్ణయ్య, భీమయ్య, వాజీద్, ఇబ్రహీం, ఫారూఖ్, నిజామ్, జగదీశ్, అనిల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ఘోర ప్రమాదం

● సిలిండర్ల లారీ బోల్తా

రాజాపూర్: మండల పరిధిలోని రంగారెడ్డిగూడ గ్రామ స్టేజి వద్ద శుక్రవారం తెల్లవారు జామున సిలిండర్ల లారీ అదుపుతప్పి బోల్తాపడింది. స్థానికుల వివరాల మేరకు డ్రైవర్ నిద్రమత్తులో వాహనాన్ని నడపడంతో లారీ బోల్తాకొట్టిందని అన్నారు. ఈ ప్రమాదంలో సిలిండర్లు పేలక పోవడంతో తృటిలో ఘోర ప్రమాదం తప్పిందని స్థానికులు చెప్పారు

నంద్యాలలో నవాబ్‌పేట నాయకులు

నవాబ్‌పేట: నంద్యాల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జహీరక్తర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వినాయక ఉత్సవ కమిటీఎన్నిక

నవాబ్‌పేట: మండల కేంద్రమైన నవాబ్‌పేటలో శుక్రవారం వినాయక ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రవీంద్ర యువజన సంఘం అధ్యక్షుడు మాడెమోని రాజు తెలిపారు. గౌరవ అధ్యక్షుడుగా ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీ ఇందిరాదేవి, సర్పంచు వీరప్ప, మాజీ ఎంపీపీ నర్సింములు, అధ్యక్షుడుగా ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా సంతోష్, ఉపాధ్యక్షుడుగా ప్రభాకర్, నరేష్, కార్యదర్శిగా రాజు, కోశాధికారిగా శివరాజు, శ్రీధర్, సలహాదారులుగా రవీందర్, మెండె శ్రీను, మల్లేష్, డెకరేషనX విష్ణు, రఘు, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు తెలిపారు.

కొనసాగుతున్న మిజిల్స్‌రుబెల్లా వ్యాక్సినX

నవాబ్‌పేట: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ ఆదేశానుసారం చిన్నారులకు మిజిల్స్ రుబెల్లా టీకాలు వేయిస్తున్నట్లు వైద్యాధికారి విజయలక్ష్మి తెలిపారు.

రాజాపూర్ మండలంలో..

రాజాపూర్: మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం చిన్నారులకు మిజిల్స్ రుబెల్లా టీకాలు వేశారు. మండల వైద్యాధికారి జావిద్‌హుస్సేనX ఆద్వర్యంలో మండల కేంద్రంలోని పలు గ్రామాలు మల్లెపల్లి, ఇబ్రహీంపల్లి తండాలలో పాఠశాలలు, అంగనX వాడీ కేంద్రాలలోని విద్యార్థులకు వైద్య సిబ్బంది టీకాలు ఇ చ్చా రు.

పుస్తక సామగ్రి పంపిణీ

నవాబ్‌పేట: మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న సాక్షరభారతX కో-ఆర్డినేటర్లకు శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీడీవో సాయిలక్ష్మి పుస్తక సామాగ్రిని పంపిణీ కార్యక్రమంలో వివిధ గ్రామాల కో-ఆర్డి నేటర్లు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధులకు అవగాహన సదస్సు

బాలానగర్: బాలానగర్ తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ రాంబాయి నూతన ఇసుక విధానంపై ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించారు. గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఇసుక కొరత ఏర్పడడంతో జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ నూతన విధానాన్ని ప్రకటించినట్లు తెలిపారు. జిల్లాలోని సంగంబండ, ఉట్కూర్, మాగనూర్, కోయిల్‌సాగర్, మద్దూర్, ముసాపేట మండలాల్లో ఇసుక డంప్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైనవారు ఆనలైనX ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. .

ఇసుకను సద్వినియోగంచేసుకోండి

● తహసీల్దార్ శ్రీనివాసులు


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు

నవాబ్‌పేట: పాలమూరు ఇసుక పేరుతో ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తుందని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయలో ఏర్పాటు చేసిన పాలమూరు ఇసుక కార్యక్రమంపై ప్రజలు, వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఇసుక కావాల్సిన వినియోగదారులు ఆనX లైనX లో పాలమూరు ఇసుకకు దరఖాస్తు తీసుకోవాలన్నారు. జిల్లాలో కోస్గి, కోయిలకొండ, మిడ్జిల్, అడ్డాకుల, ముసాపేట తదితర ఈ సమావేశంలో ఎంపీపీ శ్రీనివాస్, మార్కెట్ చైర్మెనX నర్సింహ్మాచారి, మాజీ ఎంపీపీ నర్సింహులు అన్నారు. ఉప తహసీల్దార్ ఆజాం అలీ, సర్పంచX లు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్: గ్రామాలలోని ఇసుక అవసరమున్న వారు ఆన్‌లైన్‌లో ధరకాస్తులు చేసుకొని డీడీలు చెల్లిస్తే నేరుగా ఇంటివద్దకు ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తీసుకవస్తారని జెడ్పీటీసీ హైమావతి బాల్‌రెడ్డి, ఎంపీపీ దీపాగోపాల్‌రెడ్డి, తహసీల్దార్ పాండునాయక్, ఎంపీడీవో కుమారస్వామి, ఎస్సై సైదులులు తెలిపారు.

గుప్త నిధుల కోసం ప్రయత్నం

కోయిలకొండ రూరల్ : మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి విగ్రహం కింద గుప్త నిధులు ఉన్నాయని ప్రయత్నిస్తున్న దుండగులు పోలీసులకు పట్టుబడ్డారు. ఎస్సై శ్రీకాంత్ రెడ్డి వివరాల మేరకు.. కోయిలకొండకు చెందిన వెంకట్రాములు ఖిలగుట్ట వెనుక ఉన్న తన వ్యవసాయ పొలంలో ఆంజనేయస్వామి గుడి ఉంది. ఆ గుడిలో గుప్త నిధులు ఉన్నాయని, వాటిని తీయాలని సుబ్రమణ్యం, శ్రీనివాసులు, వేణు, మల్లేష్, దాసు, రాజు, గంగన్న, రమేష్‌లు కలిసి శుక్రవారం పన్నాగం పన్నారు. శుక్రవారం ఆలయంలో గుప్త నిధుల కోసం ప్రయత్నిస్తుండగా పరిసర పొలాల వారు పోలీసులకు సమాచారం అందించారు. దుండగులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని రిమాండ్‌కు తరలించామని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణీ

నారాయణపేట రూరల్ : మండలంలోని బోయిన్‌పల్లి, బోయిన్‌పల్లితండా పాఠశాలల్లో పేట సూర్యఫ్రండ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రామేశ్వరమ్మ, రాజేశ్, కృష్ణారెడ్డి, రఘు, రాఘవేందర్, బాల్‌రాజ్, అంబరీష్, అంబర్‌నాథ్, నితిన్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, మాణిక్యమ్మ, ఎం.వెంకటయ్య, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ దేవాలయ నిర్మాణానికి భూమిపూజ

నారాయణపేట రూరల్ : మండలంలోని బోయిన్‌పల్లి తండాలో గిరిజన గురువు సేవాలాల్ ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో హరిశ్చంద్రనాయక్, హన్మంతునాయక్, సేవ్యానాయక్, లక్ష్మణ్‌నాయక్, రవినాయక్, లోక్యానాయక్, గోబ్ర్యానాయక్, సీత్యానాయక్, కాళ్యానాయక్, ఎంక్యానాయక్ ఉన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో తరగతుల బహిష్కరణ

దామరగిద్ద : మండలంలోని కాన్ కుర్తి గ్రామానికి చెందిన గోపాల్(14) గురువారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, ఆ బాలుడి మృతికి సంతాపంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలోని పాఠశాలల్లో తరగతులను బహిష్కరించారు. మృతుడు కాన్ కుర్తి జడ్పీహెచ్ ఎస్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సురేష్‌రెడ్డి, గంగాధర్, సూర్యకుమార్, భీంరెడ్డి ఉన్నారు.

టీఆర్ఎస్‌లో చేరింది మా పార్టీ వాళ్లు కాదు : బీజేపీ

నారాయణపేట రూరల్ : మండలంలోని జాజాపూర్‌లో గురువారం టీఆర్ఎస్‌లో చేరిన వారు మా పార్టీకి చెందిన వ్యక్తులు కాదని బీజేపీ నాయకులు అన్నారు. శుక్రవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ టీఆర్ఎస్ నాయకులు ఇలాంటి అసత్య ప్రకటనలు మానుకోవాలన్నారు. కార్యక్రమంలో రామకృష్ణగౌడ్, కిష్టప్ప, లోమ్టే విఠల్‌రావు, బాలగారి నర్సిములు, బాలప్ప, వడ్ల గోవిందులు ఉన్నారు.

‘ప్లిలలు లేని పాఠశాలను ప్రారంభించడం తగదు’

మరికల్ : మరికల్‌లోని కస్తూర్బా పాఠశాలను ప్లిలలు లేకున్నా ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి ప్రారంభించారని, ఇది తగదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరహరి, విండో చైర్మన్ నిరంజన్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం స్థానిక కస్తూర్బాను వారు సందర్శించారు. కార్యక్రమంలో రాజేందర్‌గౌడ్, వీరబసంతు, సాలెకృష్ణయ్య, హన్మంతు, వెంకటేశ్వర్లుగౌడ్, రవిగౌడ్, శ్రీనివాసులు, గొల్లకృష్ణయ్య, జంగిల్‌సాబ్, మొగులప్ప ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

మరికల్ : మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మరికల్‌లోని రేయిన్ బో పాఠశాలలో శుక్రవారం టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణుల మధ్య దయాకర్‌రెడ్డి కేక్ కట్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆనంద్‌కుమార్, రఫీ, మోహన్ రెడ్డి, శ్రీనివాసులు, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వ బ్రాహ్మణులు ఆర్థికంగా ఎదగాలి

నారాయణపేట టౌన్ : విశ్వ బ్రాహ్మణులు ఆర్థికంగా ఎదగాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ వడ్ల శేఖరయ్యచారి అన్నారు. శుక్రవారం స్థానిక మహాంకాళీ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మండల విశ్వ బ్రాహ్మణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జి.శ్యాంసుందర్‌చారి, గౌరవ అధ్యక్షులుగా సత్యనారాయణచారి, దేవానందచారి, కోశాధికారిగా లక్ష్మణచారి, ప్రధానకార్యదర్శిగా వెంకట్‌స్వామిలను ఎన్నుకున్నారు.

శ్రావణి మహాయజ్ఞం ప్రారంభం

నారాయణపేట టౌన్ : శ్రావణమాసంలో భాగంగా స్థానిక దయానంద విద్యామందిర్ ఆర్య సమాజంలో శ్రావణి మహాయజ్ఞం కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ యజ్ఞం చేయడం వల్ల సకాలంలో వర్షాలు కురిసి వాతావరణం శుద్ధిపాడి పంటలు, ఈశ్వర అనుగ్రహం, దేశ సమైక్యత సాత్కార్యం అన్నింటికి మంచిదని ఆర్యసమాజం ప్రతినిధులు తెలిపారు.

3వ రోజుకు చేరిన సమ్మె

దామరగిద్ద : గ్రామీణ ప్రాంతంలోని పోస్టల్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక తపాలా కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మె శుక్రవారం మూడో రోజుకు చేరింది. కార్యక్రమంలో సేవ్యానాయక్, మల్లికార్జున్ , నరేష్, నర్సిములు, రాజు నాయక్, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్దలో సప్తభజన..

దామరగిద్ద : వర్షం కోసం స్థానిక రాంమందిర్‌లో చేపట్టిన సప్తభజన శుక్రవారం మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాణిక్‌రావు, కిష్టప్ప, కనకప్ప, అశోక్ పాల్గొన్నారు.

17వ వార్డులో బోరు ప్రారంభం

నారాయణపేటటౌన్ : పట్టణంలోని 17వ వార్డులో నీటి ఎద్దడిని నివారించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి తన నిధుల నుంచి బోరును మంజూరు చేయగా, శుక్రవారం ఉదయం టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కోట్ల రాజవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డిలు ఆ బోరుకు పూజలు చేసి ప్రారంభించి మాట్లాడారు. నీటి ఎద్దడి నివారణకు, వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు.



సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘం మండల నాయకులు

ఘనంగా పాపన్నగౌడ్ జయంతి

కోయిలకొండ రూరల్ : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల అధ్యక్షుడు వై.పవన్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పాపన్నగౌడ్ సేవలు మరువలేనివన్నారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శేఖర్‌గౌడ్, విద్యాసాగర్‌గౌడ్, రాజుగౌడ్, పరందాములుగౌడ్, రాఘవేందర్‌గౌడ్, శ్యాంగౌడ్, నర్సింహులుగౌడ్, అంజనేయులు, ప్రభాకర్, శ్రీహరి, శ్రీను, సతీష్, ప్రవీన్ పాల్గొన్నారు.

మార్మోగిన లక్ష్మమ్మ నామస్మరణ



భక్తులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

నారాయణపేట రూరల్ : మండలంలోని లోకాయపల్లిలో లక్ష్మమ్మ అమ్మవారి జాతర ఘనంగా సాగుతోంది. శుక్రవారం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, పుష్పాలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సబ్‌కలెక్టర్ కృష్ణాదిత్యతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, ఆలయ కమిటీ చైర్మన్ హరినారాయణబట్టడ్, సర్పంచ్ తిప్పమ్మ, ఎంపీపీ మణెమ్మ, జడ్పీటీసీ అరుణ, విండో చైర్మన్ సత్యయాదవ్, నాయకులు నాగురావు నామాజీ, రతంగ్‌పాండురెడ్డి, సరాఫ్‌కృష్ణ, వెంకటేశ్వర్‌రెడ్డి, కోట్ల రాజవర్ధన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బుల్లెట్‌రాజు తదితరులు అమ్మవారి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో గందె చంద్రకాంత్ , కతలప్ప, మధుసూదన్‌రెడ్డి, అశోక్, నర్సిములు, నారాయణగౌడ్, ఊశప్ప, కన్న జగదీశ్, శ్రీనివాస్‌రావు, దినేష్ లాహొటి, ప్రవీణ్‌కుమార్, అట్టులతో పాటు మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కొనసాగిన ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ

నారాయణపేట రూరల్ : మండలంలోని బోయిన్‌పల్లి, బోయిన్‌పల్లి తండా, బండగొండ, కొల్లంపల్లి తదితర పాఠశాలల్లో శుక్రవారం కోటకొండ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో చిన్నారులకు మిజిల్స్ రుబెల్లా టీకాలు వేశారు. ఆయా కార్యక్రమాల్లో శ్రీకాంత్‌రెడ్డి, గోవిందరాజులు, గోవిందరావు, రామేశ్వరమ్మ, హన్మంతునాయక్, వెంకటయ్య, మాణిక్యమ్మ, లక్ష్మీదేవమ్మ, కరుణ, యశోద, ఇందిర, మంజుల, నాగమణి, లావణ్య, లక్ష్మి, విజయలక్ష్మి, వై.జనార్దన్‌రెడ్డి, చెన్నారెడ్డి, దస్తగిర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద : స్థానిక గీతం పాఠశాలలోని విద్యార్థులకు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అపర్ణ ఆధ్వర్యంలో సిబ్బంది రూబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమంలో కళావతి, రాణిశ్రీ, లక్ష్మీదేవి ఉన్నారు.

ఇసుక కొనుగోలుపై సమావేశం

మరికల్ : ఇసుక కొనుగోలుపై మరికల్ తహసీల్దార్ చంద్రశేఖర్ శుక్రవారం గ్రామ రైతులు, వ్యాపారులకు స్థానికంగా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇసుక అవసరమున్న వారికి ప్రత్యేకమైన వెబ్‌సైట్ ఏర్పాటు చేశామన్నారు. మీ సేవలో డబ్బులు చెల్లిస్తే ఇంటి వద్దకు ఇసుక వచ్చేలా రూపకల్పన చేశామన్నారు. దొంగతనంగా సరఫరా చేసే అవసరం లేదన్నారు. ప్రభుత్వానికి డీడీలు కట్టి అనుమతి తీసుకొని దర్జాగా ఇసుకను సరఫరా చేయవచ్చునన్నారు. సమావేశంలో ఎంపీపీ శశికళ, ఎస్సై జములప్ప, విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, పేట మార్కెట్ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఈఓపీఆర్డీ కాళప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆన్ లైన్ విధానం ప్రారంభం

కోయిలకొండ రూరల్ : ఆన్ లైన్ ద్వారా ఇసుకను తరలిస్తున్న వాహనాలను శుక్రవారం ఉదయం 6 గంటలకు జాయింట్ కలెక్టర్ శివకుమార్‌నాయుడు ప్రారంభించి మాట్లాడారు. కోయిలకొండలోని పెద్ద వాగు నుంచి ఆన్ లైన్ ద్వారా ఇసుకను తరలించేందుకు 68 ట్రాక్టర్ల యజమానులు కు అనుమతి పొందారన్నారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, వీఆర్ఓ రమేష్, పలువురు ట్రాక్టర్ల యజమానులు పాల్గొన్నారు.

బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా రఘురామయ్యగౌడ్

నారాయణపేట : స్థానిక మున్సిపాలిటీలో బీజేపీ తరపున ఫ్లోర్ లీడర్‌గా రఘురామయ్యగౌడ్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా గౌతమిలను నియమిస్తూ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి ఇచ్చిన నియామకపు పత్రాలను శుక్రవారం కమిషనర్ సురేష్‌కు ఆ పార్టీ నాయకులు అందించారు. ఇటీవల చైర్‌పర్సన్ గందె అనసూయతో పాటు 19వ వార్డు కౌన్సిలర్ అక్కమహాదేవి టీఆర్ఎస్‌లో చేరడంతో కౌన్సిల్‌లో ఫ్లోర్‌లీడర్ల నియామకానికి బీజేపీ చర్యలు చేపట్టింది. కమిషనర్‌ను కలిసిన వారిలో నాయకులు నందునామాజీ, ప్రభాకర్‌వర్ధన్ , వెంకట్రాములు, బాల్‌లింగం, మిర్చీ వెంకటయ్య, చెన్నారెడ్డి, గోపాల్‌యాదవ్, వినోద్, మహేష్, శివరాజ్, రఘురామయ్యగౌడ్, రామలక్ష్మమ్మ, సుజాత, భారతమ్మ, సత్యనారాయణ తదితరులున్నారు.

రైతు సమస్యలను పరిష్కరించాలని వినతి



అధికారికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నారాయణపేట టౌన్ : రైతు సమస్యలను పరిష్కరించాలని బీకేఎస్ నాయకులు శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని అధికారికి వినతిపత్రం ఇచ్చారు. జిల్లాలోని రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకోబా, బాల్‌చందర్‌రెడ్డి, గోపాల్, అంజయ్య, నారాయణ, కె.వెంకటయ్య తదితరులున్నారు.

కోయిల్‌సాగర్ నీటిమట్టం 19 అడుగులు

దేవరకద్ర: జిల్లాలోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నీటి మట్టం శుక్రవారం సాయంత్రానికి 19 అడుగులు ఉన్నట్లు ప్రాజెక్టు పర్యావేక్షకుడు లక్ష్మయ్య తెలిపారు. ప్రాజెక్టులో మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 32 అడుగులు. మరో పదమూడు అడుగుల నీరు చేరితే ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉందని అన్నారు.

ఘనంగా శ్రావణ సప్తహ యజ్ఞం



యజ్ఞం నిర్వహిస్తున్న వేదపండితులు

అమిస్తాపూర్, (భూత్పూర్): మండలంలోని అమిస్తాపూర్‌లో ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రావణ సప్తహ యజ్ఞం నిర్వహించారు. ప్రతి ఏటా శ్రావణమాసంలో మూడురోజుల పాటు శ్రావణ సప్తహ యజ్ఞ నిర్వహిస్తున్నట్లు ఆర్యసమాజ్ సభ్యులు జయశంకర్‌ఆర్య తెలిపారు. శ్రావణమాసం చివరి వారంలో ఉన్నందున శుక్రవారం నుంచి మూడురోజుల పాటు ఈ యజ్ఞ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కేవీ రెడ్డి, రాములు, మాజీ సర్పంచు వీరస్వామి, లైన్ మెన్ భాస్కర్ దంపతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

'2019లో టీడీపీకి పూర్వవైభవం'

దేవరకద్ర/చిన్నచింతకుంట: వచ్చే ఎన్నికల్లో టీడీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని మక్తల్ మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులు కేక్‌కట్‌చేసి ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు హన్మంతురెడ్డి, నాగరాజు, నాగయ్యశెట్టి, మోహన్ రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పత్తి పంట పరిశీలన

మద్దిగట్ల, (భూత్పూర్): పత్తిపంటల్లో పురుగుల ఉధ్రితిని కనిపెట్టడానికి లింగాకర్షణ బుట్టలు ఎంతో ఉపయోగపడుతాయని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయశాఖ విద్యార్థులు రైతులకు సూచించారు. శుక్రవారం పొలాల్లో లింగాకర్షణ బుట్టల పంపిణీ, వాటి ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. లింగాకర్షణ బుట్టల వల్ల రెక్కల మగపురుగులు బుట్టలో పడి పురుగుల యొక్క సంఖ్య తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు చంద్రయ్య, ఉపసర్పంచు నర్సింహరెడ్డి, రవీందర్‌రెడ్డి, విద్యార్థులు సువర్ణ, సౌమ్య, కావ్య, సౌజన్య, కళ్యాణి, అశ్లేశ, రైతులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల నిరసన

చిన్నచింతకుంట: కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఆల్ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో తపాల ఉద్యోగులు మండలంలోని లాల్‌కోట సబ్ ఆఫీస్ ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, గోపాల్, పర్వతమ్మ, సాయిదాబోగం, రాంరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరుడికి లక్ష బిల్వార్చన

చిన్నచింతకుంట: మండలంలోని చిన్నవడ్డెమాన్ గ్రామ సమీపంలో గల రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవార ం లక్షబిల్వార్చన పూజల ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి, హైకోర్టు న్యాయవాది మధుసూదన్ రెడ్డి, నాయకులు రాంరెడ్డి, ఎంపీటీసీ రాజేశ్వరి, రాము, కురుమూర్తి దేవస్థాన కమిటీ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, కుమారస్వామి, పూజారి వీరేషం, భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

మాత గంగాభవానికి జలాభిషేకం

చిన్నచింతకుంట: శ్రావణ మాసంలో చివరి శుక్రవారం సందర్భంగా మండల కేంద్రంలోని మాత గంగాభవాన్ని ఆలయంలో గంగమ్మకు జలాభిషేకం నిర్వహించారు. భక్తులు బిందెలతో నీటిని తెచ్చి అభిషేకించారు.

మండల పీఆర్‌టీయూ(టీఎస్) కార్యవర్గం ఎన్నిక

అడ్డాకుల/మూసాపేట: మండల పీఆర్‌టీయూ(టీఎస్) నూతన అధ్యక్షునిగా గుడిబండ పాఠశాలకు చెందిన ఆర్.శ్రీధర్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యవర్గాన్ని గురువారం జిల్లాకేంద్రంలోని పీఆర్‌టీయూభవన్ లో ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బాలకిష్టయ్య, అసోసియేట్ అధ్యక్షునిగా సురేందర్, కార్యదర్శిగా ఆంజనేయులు, మహిళా ఉపాధ్యక్షురాలిగా నాగరాణి, కార్యదర్శిగా ధనలక్ష్మి ఎన్నుకున్నారు. మూసాపేట మండల అధ్యక్షునిగా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా సుదర్శన్ గౌడ్, అసోసియేట్ అధ్యక్షునిగా చంద్రశేఖర్‌రెడ్డిని ఎన్నుకున్నారు.

రుబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరి

అడ్డాకుల: పిల్లలకు రుబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని, ఇది వారి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఝాన్సీరాణి అన్నారు. మండలంలో శుక్రవారం రెండవ రోజు రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతమైంది. మండల కేంద్రంలోని అడ్డాకుల పబ్లిక్‌స్కూల్, మాతృశ్రీ పాఠశాలలోని విద్యార్థులకు టీకాలు వేశారు. తిమ్మాయిపల్లి, కాటవరం తండా ప్రాథమిక పాఠశాలలో కార్యక్రమంలో ఝాన్సీరాణి పాల్గొని విద్యార్థులకు టీకాలు ఇచ్చారు. కాగా మొదటి రోజు 782 మంది విద్యార్థులకు టీకాలు ఇవ్వగా రెండవ రోజు అంతకంటే ఎక్కువగా శుక్రవారం 896 మందికి ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎన్ ఎంలు, అంగన్ వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

టీకాలకు మంచి స్పందన

మూసాపేటలో...రుబెల్లా టీకాలకు మంచి స్పందన వస్తుందని మండల వైద్యాధికారిణి జరీనాభాను అన్నారు. మండలంలో శుక్రవారం రెండవరోజు రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమం చురుగ్గా కొనసాగింది. మండలంలోని రాచాల, పొన్నకల్, గాజులపేట, గ్రామాలలోని పాఠశాలల విద్యార్థులకు టీకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జరినాభాను పర్యవేక్షించారు. మొదటి రోజు మండలంలో 1022 మంది విద్యార్థులకు టీకాలు ఇవ్వగా, రెండవ రోజు 543 మంది విద్యార్థులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఏఎన్ ఎంలు, అంగన్ వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



కాటవరం తండాలో రుబెల్లా టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

మద్యనిషేధం అమలు చేసిన వారికే అధికారం

భూత్పూర్: వచ్చే ఎన్నికల్లో సంపూర్ణ మద్యపాన నిషేదాన్ని విధించే ప్రభుత్వానికే పట్టం కడతామని మహిళలందరు తీర్మానం చేశారు. శుక్రవారం అమిస్తాపూర్‌లో జిల్లా కేంద్రం నుంచి వచ్చిన చైతన్య మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదేవి ఆధ్వర్యంలో స్థానిక డ్వాక్రా భవనంలో మహిళలతో చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. మద్యం షాపులు అమిస్తాపూర్ గ్రామంలో ఎక్కువగా ఉన్నాయని, దీనిని అరికట్టాల్సిన అవసరం ఉందని, గతంలో ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని బెల్టు షాపులను వెంటనే మూసివేయించాలని మహిళలందరు ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మద్యంతో పలు కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయన్నారు. గుడుంబాను ఏ విధంగా బంద్ చేశారో. బెల్టు షాపులను, మద్యాన్ని అలాగే నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య మహిళా సంఘం సభ్యులు మంగమ్మ, పావని, జయమ్మ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.



అమిస్తాపూర్‌లో సమావేశమైన మహిళలు

నేడు కోర్కెలు తీర్చే చెన్నకేశవస్వామి ఉత్సవం

మూసాపేట: మండలంలోని కొమ్మిరెడ్డిపల్లి గుట్టలో చంద్రాయుడి గుట్టపై వెలిసిన చెన్నకేశవస్వామి భక్తుల కోరికలు తీర్చే దేవుడిగా ప్రశస్థి. జాతీయ రహదారికి దగ్గరగా గుట్టపై వెలిసిన స్వామి వారి క్షేత్రం ప్రజలను ఇట్టే ఆకట్టుకుంటుంది. గుట్టపై భాగంలో గుహలో వెలిసిన స్వామివారిని దర్శించుకోవాలంటే అత్యంత ఇరుకైన ప్రాంతం గుండా చేరుకోవాలి. కాగా ప్రతి ఏడాది శ్రావణమాసంలో చివరి శనివారం రోజు చెన్నకేశవస్వామి ఉత్సవాలను చేయడం ఆనవాయితీగా వస్తుంది. కొమ్మిరెడ్డిపల్లి గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు ఉత్సవాలకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. దీంతో పాటు శనివారం దేవాలయం వద్ద ఎడ్ల బండ్ల ప్రదక్షిణలు జరుగనున్నాయి. ఇందుకు సంబంధించి గ్రామస్థులు ఏర్పాట్లను పూర్తి చేశారు. కొత్తగా కోనేరును తీర్చిదిద్దారు.

హాజరు కానున్న ఎమ్మెల్యే ఆల

కాగా చెన్నకేశవస్వామి ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఉత్సవాల్లో పాల్గొననున్నారు.

పాడి పశువులపై శ్రద్ధ అవసరం

భూత్పూర్: పాడి గేదెలపై శ్రద్ధ చూపి వాటికి సోకే వ్యాధులను సకాలంలో గుర్తించి చికిత్స చేయించాలని పశువైద్యాధికారి డాక్టర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గోపన్నపల్లి గ్రామంలో జెర్సీ పాల కేంద్రం ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పాడి పశువులకు పరీక్షలు నిర్వహించారు. పాడిపోషకులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జెర్సీ కంపెనీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ఏజెంట్ బత్తుల మల్లేష్ తదితరులున్నారు.

పాము కాటుతో మహిళ మృతి

భూత్పూర్: ఇంట్లో నిద్రిస్తున్న ఓ మహిళ పాముకాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. గ్రామస్థుల కథనం ప్రకారం మండలంలోని కప్పెట గ్రామానికి చెందిన వడ్డె ఎల్లమ్మ(65) గురువారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా పాము కాటుకు గురైంది. కుటుంబ సభ్యులు శుక్రవారం తెల్లవారు జామున 108 వాహనంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిందని తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

సిబ్బంది సహకారంతోనే అవార్డు

భూత్పూర్: మండలంలో అన్ని సబ్‌స్టేషన్ ల పరిధిలో విద్యుత్ సిబ్బంది సకాలంలో ఎంతో కష్టపడి సమయాన్ని వృథా చేయకుండా పనిచేసినందుకుగాను అవార్డు వచ్చిందని విద్యుత్ శాఖ ఏఈ నరెందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం భూత్పూర్ విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈని సిబ్బంది ఘనంగా సన్మానించారు. అందరు కష్టపడి వినియోగదారులకు విద్యుత్ సమస్యలు లేకుండా నిరంతరం పనిచేసినందుకు గాను ప్రభుత్వం గుర్తించి అవార్డు ఇచ్చిందని, ఈ అవార్డు సిబ్బంది అందరికి వర్తిస్తుందని ఏఈ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది డి.పాండు, శ్రీనివాసులు, జంగయ్య, రామలింగం, జానీ, భాస్కర్, రాజు, అంజయ్య, అర్వ రవికుమార్, మోహన్ , సాదిక్, ఫయాజ్, ప్రహలాద్, బాలరాజు పాల్గొన్నారు.

మినీ ఇంటర్వ్యూ

మెరుగైన సేవలు అందిస్తున్నాం

● వైద్యాధికారిణి జరీనాభాను



మూసాపేట: జానంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని మండల వైద్యాధికారిణి డాక్టర్ జరీనాభాను తెలిపారు. మండల ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ చికిత్సలు చేస్తున్నామన్నారు. శుక్రవారం ఆమె ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.

ఆసుపత్రిలో ఏఏ సేవలు అందిస్తున్నారు ?

అన్ని వైద్యచికిత్సలు చేస్తున్నాం. ముఖ్యం గా కాన్పులు, కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేస్తున్నాం. ప్రజల నుంచి సైతం మంచి స్పందన వస్తుంది. గర్భిణీలు మా ఆసుపత్రిలోనే డెలివరీ చేయించుకోవడానికి ముందుకొస్తున్నారు. గ్రామాలలో ప్రజలను చైతన్యం చేయడం బట్టే ఆసుపత్రికి వచ్చే వారి సంఖ్య పెరిగింది.

శస్త్రచికిత్సలకు ముందుకు వస్తున్నారా ?

వస్తున్నారు. గత ఏడాది 183 శస్త్రచికిత్సలు చేశాం. ఈ ఏడాది జూన్ నుంచి ఇప్పటి వరకు 44 కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేశాం. డెలివరీలు సైతం బాగా అవుతున్నాయి. ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 62 గెలివరీలు ఆసుపత్రిలో చేశాం. ఆగస్టు నెలలో ఇప్పటి వరకు 20 కాన్పులు జరిగాయి. ఆసుపత్రిలో మెరుగైన చికిత్సలు అందిస్తున్నాం కాబట్టే గర్భిణీల నుంచి మంచి స్పందన వస్తుంది.

సిబ్బంది కొరత ఉందా ?

సిబ్బంది కొరత లేదు. కాకపోతే నలుగురు డిప్యుటేషన్ పై జిల్లా కేంద్రంలో పని చేస్తున్నారు. రాచాల ఏఎన్ ఎం పోస్టు ఖాళీగా ఉంది. మిగితా అన్ని స్థాయిల్లో సిబ్బంది ఉన్నారు. వారంతా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నాము.

గ్రామాలలో ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది ?

ఇప్పటి వరకు బాగానే ఉంది. ఈ ఏడాది వర్షాలు కురవకపోవడంతో సీజనల్ వ్యాధులు సోకలేదు. సిబ్బందిని, ఆశా కార్యకర్తలను గ్రామాలలో అనునిత్యం అప్రమత్తం చేస్తున్నాం. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించి నిల్వ ఉన్న నీటిని పారద్రోలి క్లోరినేషన్ చేసే విధంగా చూస్తున్నాం.

సినిమా గైడ్



రాఘువేంద్ర : నక్షత్రం

కూరగాయల ధరలు



పచ్చిమిర్చి	80	కాకరకాయ	40
టమాట	60	చౌవులకాయ	30
వంకాయ	60	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	20
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

ఆన్‌లైన్‌లో ఇసుక ..!


జెండా ఊపి పాలమూరు ఇసుక పథకాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

- అక్రమ రవాణాను అడ్డుకోవచ్చు
- లబ్ధిదారులకు ఎంతో మేలు
- కలెక్టర్ రొనాల్డ్‌రోస్

కోస్గి రూరల్: మండల పరిధిలోని బిజ్జారం వాగు నుంచి పాలమూరు ఇసుక పథకాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ప్రారంభించారు. బిజ్జారం వాగులోని ఇసుక నాణ్యతను ఆయన ఎరిశీలించారు.ప్రభుత్వం ఆనX లైనX ద్వారా ఇసుక రావాణను నిర్వహించడానికి ముఖ్యకారణం లబ్ధిదారులకు సలభంగా ఇసుక అందించడమేనని, అక్రమాలను అరిక్టడం, ప్రభుత్వానికి ఆధాయం సమకూర డం కోసమేనని ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందాన్నారు అక్రమంగా ఇసుకతరలిస్తే ట్రాక్టర్లను సీజ్‌చేసి కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ కృష్ణ ఆదిత్య, ఎంఆర్‌ఐ ఆశోక్, సీనియర్ అస్టింట్ గురురజరావు, ఆర్‌ఐ సధాకర్ రెడ్డి, మైనింగ్ అదికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఊట్కూర్‌లో...

ఊట్కూర్: జిల్లాలో అమల వుతున్న నూతన ఇసుక విధానం ప్రకారం ప్రజలకు తమకు ఇసుక అవస రమయితే అన్‌లైన్ ద్వారనేజ దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ తిరుపతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పట్టాణాల్లో ఇళ్ల నిర్మాణాల కోసం అదిక డబ్బులు ఖర్చు చేసుకోకుండా తక్కువ ధరకే ఇసుక అందేలా కొత్త విధానం ఉందని తెలిపారు. కిలో మీటర్ల ధూరం బట్టిధర ఉంటుందని అన్నారు. ఆరవై కిలో మిటర్ల దూరానికి నాలుగు వేల ఐదువంద లకన్న ఎక్కువ కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ సతీష్‌కుమార్, యంపిటీసీ గొవిందప్ప, సర్పంచ్‌లు భీంరెడ్డి,భాస్కర్, ట్రాక్టర్ల యజమానులు విఆర్‌ఏలు పాల్గొన్నారు.

ట్రాక్టర్లకు జీపీఎస్..

జిల్లాలో ఫైలెట్ ప్రాజెక్టుగా నూతన ఇసుక పాలసీతో గురువారం రాత్రి మండల కేంద్రంలోని ట్రాక్టర్లకు అదికారులు జీపీఎస్‌ను అమ ర్చారు. మండల కేంద్రానికి చెందిన నర్సమ్మ, భానుచందర్, మాధురెడ్డిల తో పాటు పగిడిమారి గ్రామానికి చెందిన జాఫర్ రూ. 15000 కట్టిరి జిష్టర్ చేసుకున్నారు. వీరి ట్రాక్టర్లకు గులాబి, ఎరుపు రంగులు వేయడంతో పాటు ప్రతి ట్రాక్టర్‌కు సమాచారం ఇచ్చేలా జీపీఎస్‌ను హైదరాబాద్ బీహెచ్‌ఈఎల్‌కు చెందిన సెంటర్ ఫర్ డిజిటల్ లిట్రసీ అండ్ టెక్నాజీకి చెందిన ప్రతినిధులు ఈ విధానాన్ని అమర్చారు. ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లకు జీపీఎస్ పని చేసే విదానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, విఆర్‌ఏ రాజప్ప పాల్గొన్నారు.

మాగనూర్‌లో..

మాగనూర్: ప్రభుత్వం ప్రవేశాఎట్టిన నూతన పాలసీ ప్రకారం వినియోగ దారులు ఇసుకను కొనుగోలు చేయాలని తహసీల్దార్ వెంకటేశ్వర్‌గుప్తా కోరారు. శుక్రవారం స్థానికంగా ఎంపీడీవో మాట్లాడుతూ అక్రమఇసుక రవాణాను కట్టేందుకు ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా నూతన ఇసుక విధానం తీసుకు వచ్చిందన్నారు. ఇసుక వ్యాపారంతో ప్రభుత్వానికి ఆధాయం పెరుగు తుండడంతో కొత్త పద్ధతిని తీసుకు వచ్చిందన్నారు. ఇసుక అవసర మున్నవారు ఆనX లైనX లో బుక్ చేసుకోవాలని తెలిపారు. ఇసుక అవసరమైన వారు ఆనX లైనX ద్వారా డబ్బులు చెల్లించి ఇసుక పొందాల్సి ఉంటుందన్నారు. అక్రమ ఇసుక జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీటీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు వెంకటయ్య, సర్పంచులు రాజు, ఊసెనప్ప, మారెప్ప, పూలావతి, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రేమోన్మాదాన్ని ఖండించండి

మక్తల్: ప్రేమోన్మాదాన్ని ఖండిస్తు శుక్రవారం స్థానిక అయ్యప్ప డిగ్రీ కళాశాలలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్టూ జిల్లా కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ దేశంలోని మహిళలపై, విద్యార్థులపై రోజు రోజుకు ప్రేమోన్మాదం పేరుతో జరుగుతున్న అరాచకాలను దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి భగవంతు, పీడీఎస్‌యూ నాయకులు భాస్కర్, తిమ్మేష్, అరుణ్, మన్యం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'పరిమితికి మించి ప్రయాణికులుంటే లైసెన్సులు రద్దు'

మక్తల్: ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే ఆటో డ్రైవర్ల లైసెన్సులు రద్దు చేస్తామని సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శుక్రవారం స్థానికంగా పీఎస్ ఆవరణలో నియోజకవర్గంలోని మండలాల పరిధిలోని ఆటోడ్రైవర్లతో సమావేశమై మాట్లాడారు. ఆటో డ్రైవర్లు గ్రామాలకు ప్రయాణికులనుచేరవేసేముందు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండ పాటించాలన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

- మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి

మక్తల్: టీడీపీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని సంగంబండలో టీడీపీ ఆధ్వర్యంలో కార్యకర్తలు దయాకర్‌రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు.

టీడీపీ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ..

మక్తల్ నల్లజానమ్మ దేవాలయం నుంచి టీడీపీ నాయకులు బైకు ర్యాలీని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్య క్రమంలో మాజీ ఎంపీపీ చంద్రకాంతX గౌడ్, సర్పంచX భాగ్యమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు తాయప్ప, రమేష్‌రావ్, అన్వర్‌అలీ, మధుసూదనX రెడ్డి, కుర్మయ్యగౌడ్, చంద్రశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

నర్వలో..

నర్వ: మక్తల్ మాజీ ఎమ్మెల్యే దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం నర్వ మాజీ సర్పంచX వెంకటేశ్వర్‌రావ్ నివాసం వద్ద టీడీపీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి హాజరై కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అంత కు ముందు ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

ఎంఆర్ వ్యాక్సినX టీకాల పంపిణీ

మక్తల్: స్థానిక చైతన్య విద్యా మంధీర్, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు లయనX్స క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఆర్ వ్యాక్సినX టీకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సభ్యులు చంద్రకాంతX గౌడ్, గోపాల్‌రెడ్డి, బోయరవి, పాపిరెడ్డి, నాగప్ప, రమేష్‌రావ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మీజిల్స్ రుబెల్లా టీకాల పంపిణీ...

కోస్గి: చిన్నారుల్లో ప్రబలే తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయసు గల పిల్లలకు శుక్రవారం టీకాలు వేసినట్లు గుండుమాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు శ్రీశైలం తెలిపారు.

బీజేపీ మహాధర్నా

కోస్గి: మహబూబ్‌నగర్ జిల్లాలో రైతుల వలసలను అరికట్టి, వారి సమస్యలను పరిష్కరించాలని బీజేపీ ఆధ్వర్యంలో రైతులు శుక్రవారం పట్టణంలోని శివాజీ చౌరస్తాలో మహాధర్నా నిర్వహించారు. బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంటురమేశ్ మాట్లాడుతూ మండలంలో తీవ్రమైన వర్షాభావంతో రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా ఎండుముఖం పట్టాయని వాపోయారు. ధర్నాలో బీజేపీ నాయకులు గందె వెంకటయ్య, కూర అంజిలయ్య, కిరణ్‌కుమార్, శ్రీకాంత్, వెంకటేశ్, భాస్కర్, చంద్రప్ప, కామరపువెంకటేశ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ సభ పోస్టర్ విడుదల

మద్దూర్: మహబూబ్‌నగర్‌లో ఈ నెల 20న జరిగే జిల్లా టీమాస్ ఫోరం ఆవిర్భావసభ పోస్టర్‌ను సీపీఎం మండలనాయకులు శుక్రవారం మద్దూర్‌లో ఆవిష్కరించారు. లక్ష్మనX , ఆశప్ప, వెంకటప్ప, భీమప్ప, తదితరులు హాజరైయారు.

ప్రజల దాహం తీర్చనున్న మిషన్ భగీరథ

ఊట్కూర్: పల్లె ప్రజల దాహం తీర్చ డానికే మిషన్ భగీరథ పథకమని ఎంమ్మెల్యే చిట్టెం రామ్మోన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవా రం సాయంత్రం మం డల కేంద్రంలోని పో లీస్‌స్టేషనX సమీపంలో రూ. 25లక్షలతో నిర్మిం చనున్న లక్ష యాభై వేల లీటర సామ ర్థ్యంగల వాటర్ ట్యాంక్ పనులను పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటా్లడుతూ ఇంటింటికి నీళ్ళు ఇవ్వకుంటే ఓట్లు అడగనని చెప్పిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతయ్య, ఎంపీడీవో రవికుమార్, ఏపీవో జయమ్మ, సర్పంచ్ భాస్కర్, ఎంపీటీసీలు గొవిందప్ప, జయదేవ్, మా జీ జడ్పిటీసీ అరవింద్‌కుమార్, మాజీ ఎంపీపీ వెంకట్రామ్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకుడు లక్ష్మారెడ్డి, మెహన్‌రెడ్డి, అశోక్, గ్రామస్థులు పాల్గొన్నారు.

పుస్తక ఆవిష్కరణ కరపత్రం విడుదల

కృష్ణ: దేశంలో ఒక ప్రత్యేక సామాజిక వ్యవస్థ, నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ కొనసాగడంతో పాతపల్లిలో అగ్రకుల బ్రాహ్మణిజం కొనసాగుతోందని కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బండారి నర్సప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా పెబ్బేర్ మండలంలోని పాతపల్లి గ్రామంలో దళితులైన నూతన వదూవరులు ఆంజనేయ దేవాలయంలో ప్రవేశిస్తే ఆ గ్రామంలోని బోయలు దళితులను సామాజిక బహిష్కరణ చేశారన్నిరు. దీన్ని వ్యతిరేకిస్తు ఏడు నెలలుగా దళిత, ప్రజా సంఘాలు ఉద్యమించారని చెప్పారు. దళితుల విజయానికి సంకేతకంగా హైదరాబాద్ బషీర్‌బాగ్ క్లబ్‌లో ఈనెల 20న మధ్యాహ్నం 2 గంటల నుంచి జరిగే సభను హాజరై పుస్తకావిష్యరణకు కేవనX పీఎస్ నాయకులు, ప్రజలు హాజరు కావాలని వారు కోరారు. అనంతరం దీనికి సంబంధించి కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో కె.రాములు, నర్సింగప్ప, మోతిలాల్, కృష్ణ, పాల్గొన్నారు.

ముస్లింలపై దాడులకు నిరసనగా ర్యాలీ

ఊట్కూర్: దేశవ్యాప్తంగా దళిత ముస్లింలపై పెరుగుతున్నా దాడులకు నిరసన శక్రవారం ఎస్ఐఒ ఆధ్వర్యంలో మధ్యాహ్నం ఊట్కూర్‌లోని ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం మందు ధర్నా నిర్వహించారు. ధర్నాలో జమాతె ఇస్లామిక్ హింద్ మండల అధ్యక్షుడు గడ్డ మన్సూర్, ఎస్ఐవో అధ్యక్షుడు అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ కేంద్రరంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత ముస్లింలపైన దాడులు పెరుగుతన్నాయని అన్నారు. గోమాంసం పేరిట హింస కొనసాగిస్తున్నారని అన్నారు. తహసీల్దార్ తిరుపతయ్యకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మహిబూబ్‌అలీ, మెహమ్మద్ పాషా, జమీర్ అలి, మఖ్బల్ ఇబ్రహీం, పాన్గల్ మునీర్, అన్వర్, జావిద్, అబ్దుల్ రషీద్, యండీ ఆరీఫ్, మగ్బుల్ అహ్మద్, షానవాజ్, అబ్దుల్ రహమాన్ బాబు టైలర్, తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల నిరసన

కోస్గి: తపాలా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తపాల ఉద్యోగులు శుక్రవారం తపాల కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీడీఎస్ ఉద్యోగుల పట్ల చిన్న చూపు చూస్తోందని అన్నారు.

మక్తల్
వెంకటరమణ: డీజే దువ్వాడ జగన్నాథమ్
రాఘవేంద్ర : దుంగల్
మద్దూర్
సత్యనారాయణ : యముడు 3
కోస్గి
శ్రీలక్ష్మి : ఓం నమో వెంకటేశాయా

● ఇంటర్వ్యూ

గ్రామ అభివృద్ధే లక్ష్యం

- బి.మహాదేవప్ప, సర్పంచX , కృష్ణ



కృష్ణ: కృష్ణ గ్రామాభివృద్ధే తన లక్ష్యమని అందుకనుగుణంగా ముందుకు సాగుతున్నామని సర్పంచX బి.మహదేవప్ప అన్నారు.

గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించారా?

14వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా గ్రామానికి రూ. 10 లక్షలు మంజూరు కాగా మూడు చోట్ల సీసీ రోడ్లను నిర్మించాం.

తాగు నీటిఎద్దడి ఉందా?

గ్రామంలో ప్రస్తుతం తాగు నీటిఎద్దడి లేదు. వీధుల్లో మినీ వాటర్ ట్యాంకులు నిర్మించి నీటిని సరఫరా చేస్తున్నాం.

గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయాల్సి ఉంది?

గ్రామానికి రెవెన్యూ లేకపోవడంతో నిధులకొరత ఏర్పడుతుంది. ప్రభుత్వం కృష్ణ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ప్రకటించి గ్రామాభివృద్ధికి నిధులు కెటాయించాలి.

గ్రామంలో పారిశుధ్యంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

గ్రామంలో ఎప్పటికప్పుడు డ్రైనేజీలు శుభ్రం చేయించి గ్రామం పారిశుధ్యంగా ఉండటానికి చర్యలు తీసుకుంటున్నాం.

గ్రామంలో విద్యుత్ లైట్లు ఉన్నాయా?

గ్రామంలోని విద్యుతX లైట్లను ఏర్పాటు చేశాం. రాత్రి వెలుగు ప్రసరించేలా చర్యలు తీసుకుంటున్నాం.


ట్యాంక్ నిర్మాణానికి పూజ

మద్దూర్: మండలంలోని భూనీడ్‌లో మిషనX భగీరథ కింద నిర్మించనున్న 90వేల లీటర్ల సామర్థ్యంగల ట్యాంక్ నిర్మాణానికి ఆ గ్రామ సర్పంచX మైపాల్‌గౌడ్ శుక్రవారం గ్రా మస్థులతో కలసిసి భూమి పూజ చేశారు. సీపీఎస్ పాఠశాల ఆవరణలో నిర్మాణం చేపట్లారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజ్ వార్డు సభ్యులు, భీంరెడ్డి, బాల్‌రెడ్డి, యువజన సంఘం నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, అంజనేయులు, నారాయణ, శామప్ప, మైనోద్దీనX , తదితులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు కోసం సామూహిక సెలవులు

ఊట్కూర్: కంట్రీబ్యూటరి పెన్షన్ విదానాన్ని రద్దు కోరుతూ ఉద్యోగులుసెప్టెంబర్ ఒకటిన సామూహిక సెలవులతో నూతన పద్ధతిలో నిరసన తెలుపనున్నారు. శుక్ర వారం ఉద్యోగులు పాఠశాలల్లో సెప్టెంబర్ 1న సెలవు కోసం చిన్నపొర్ల, ఎడవెల్లి, నిలుగూర్తి, ఊట్కూర్, తిప్రాస్‌పల్లి, అవుసు లోన్‌పల్లి, బిజ్వార్, పులిమామిడి పాఠశాలల్లోని ఉపాద్యాయులు హెచ్‌ఎంలకు దరఖాస్తులు ఇచ్చారు. సెప్టెంబర్1న తమకు అన్యాయం జరిగిన రోజని ఉపాధ్యాయులు అన్నారు. అదేరోజు అందరు సాముహికంగా సెలవుపై వెళ్ళి ప్రభుత్వానికి నిరసన తెలప నున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్, శ్రీనివాస్, పృథ్వీరాజ్, గీత, అనురాధ, సుదర్శన్, పాల్గొన్నారు.

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 1,8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.




కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్X గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మెరుపుదాడి

- నాటు వైద్యుడి ఇంట్లో సోదాలు
- రూ.60 వేల మందుల స్వాధీనం
- కేసు నమోదు



పచ్చకామెర్ల వైద్యుడి ఇంట్లో సోదాలు చేస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు

గోపాల్‌పేట: నాటు వైద్యుడి ఇంటిపై డ్రగ్‌ఇన్X స్పెక్టర్లు దాడిచేశారు. నకిలీ మందులు విక్రయిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అందిన సమాచారం మేరకు శుక్రవారం వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండల కేంద్రంలో టి.శివకుమార్ అనే పచ్చ కామెర్ల వైద్యుడి ఇంటిపై గద్వాల జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, నాగర్‌కర్నూల్ జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, గ్రామ కార్యదర్శి రాఘవేందర్, వీఆర్‌వో లక్ష్మయ్యలతో కలిసి సోదాలు జరిపారు. రూ.60వేల నకిలీ మందులను స్వాధీనం చేసుకున్నట్లు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. ఇటీవలే గద్వాల జిల్లాలో దాడులు నిర్వహించి 8మందిపై కేసులు చేసినట్లు చెప్పారు. గోపాల్‌పేట పచ్చ కామెర్ల వైద్యుడి ఇంట్లో 15రకాల మందులున్నాయని, 6రకాలు సేల్‌ప్యాక్, 9రకాల ఇతర మందులు న్నాయని వాటిని స్వాధీన పరుచుకొని అతడిపై 1940-18/సీ డ్రగ్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. కోర్టులో హాజరుపరిచి తదుపరి చర్యలు తీసుకుంటామని డీఐ బాలకృష్ణ చెప్పారు.

కృష్ణా జలాల్లో పాలమూర్, రంగారెడ్డి జిల్లాలకు అన్యాయం

- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నాగం జనార్దన్X రెడ్డి



సమావేశానికి హాజరైన బీజేపీ శ్రేణులు

మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి: కృష్ణా జలాల కేటాయింపుల్లో మహబూబ్‌నగర్,రంగారెడ్డి జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, దీన్ని తాము ఖండిస్తున్నామని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నాగం జనార్దన్X రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ 6 జిల్లాల ముఖ్యనాయకులతో నిర్వహించిన కృష్ణాజలాల సాధన కార్యాచరణ సదస్సులో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్‌కు రాజకీయంగా పునర్జన్మనిచ్చిన మహబూబ్‌నగర్‌కు అన్యాయం చేస్తే ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు కేటాయించిన 2టీఎంసీల నీటిని ఈరెండు జిల్లాలకే వినియోగిస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన సీఎం, ఇప్పుడు ఇందులో అరటీఎంసీ నీటిని డిండికి తీసుకెళ్లేందుకు అనుమతులిచ్చారని ఆరోపించారు. పాలమూరు నుంచి డిండికి నీటిని తరలించవద్దని, దీన్ని నిరోధిస్తామని చెబుతూ సీఎంకు లేఖరాసిన జిల్లా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు ఇప్పుడెందుకు నోరుమెదపడం లేదని నిలదీశారు. కాంట్రాక్టర్ల కమీషన్లకు కక్కుర్తిపడి పాలమూరు ప్రజలకు అన్యాయం చేస్తే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదన్నారు. ఈ అన్యాయాన్ని సహించేదిలేదని, దీనిపై ప్రజల్లో అవగాహనపెంచి రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ నాయకత్వంలో ఉద్యమిస్తామని చెప్పారు. రంగారెడ్డి జిల్లాలోని భూములకు ఉద్దేశించిన కేపీలక్ష్మిదేవిగూడెం రిజర్వాయర్‌ని ఎందుకు ప్రారంభించడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాలమూరు ఎత్తిపోతల పథకంలో బోఫోర్స్ కంటే 40రెట్ల కుంభకోణం జరిగిందని, దీన్ని శనివారం బట్టబయలు చేస్తానని ప్రకటించారు. బీజేపీ మహబూబ్‌నగర్ జల్లా అధ్యక్షురాలు జి.పద్మజారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్‌నేత నాగూరావు నామాజీ, రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి, జిల్లాల అధ్యక్షులు నాగం శశిధర్ రెడ్డి, అయ్యగారిప్రభాకర్‌రెడ్డి, ప్రహ్లాదరావు, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారెడ్డి, నాయకులు శ్రీవర్ధన్X రెడ్డి, రజనీరెడ్డి, కొండన్న, నరసింహులు,రాములు, రతంగ్‌పాండురెడ్డి, బాలరాజు,సుదర్శన్X రెడ్డి, రాజేందర్‌రెడ్డి ఆయా జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బిజినేపల్లి : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం మంగనూరు గ్రామ సమీపంలో గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించాడు. ఎస్సై ప్రదీప్‌కుమార్ వివరాలమేరకు నారాయణపేట మండలం కోటకొండకు చెందిన చంద్రశేఖర్ (36)అనే వ్యక్తి నాగర్‌కర్నూల్‌లో ఓ ప్రైవేట్ చిట్‌ఫండ్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి పది గంటల సమయంలో మోటార్‌సైకిల్‌పై మహబూబ్‌నగర్‌కు బయలుదేరాడు. మంగనూరు గ్రామ సమీపంలో మహబూబ్‌నగర్ నుంచి బిజినేపల్లి వైపు వస్తు న్న క్రూజర్ మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టింది. దీంతో చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థిని చితకబాదిన పీఈటీ

- స్పృహ కోల్పోవడంతో ఆసుపత్రిలో చికిత్స

గద్వాలక్రైం : కుమారుడికి విద్యాబుద్దులు నేర్పమని తాము కష్టపడి పనిచేస్తూ ప్రైవేట్ స్కూల్‌కు పంపిస్తే పీఈటీ విచక్షణారహితంగా దాడిచేసి ఆస్ప త్రి పాలు చేశాడంటూ విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. విద్యార్థి తల్లిదండ్రులు రాజేశ్వరి, మహంతప్పల కథనం మేరకు జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బుర్ధపేటలోని ఇండోఇంగ్లీష్ పాఠశాలలో గట్టు మండలం పెంచికలపాడు గ్రామానికి చెందిన భరత్X 9వ తరగతి చదువుచున్నాడు. శుక్రవారం తమ కుమరుడు కూర్చున్న బెంచీదగ్గర కొందరు విద్యార్థులు తోసులాడుకున్నారన్నారు. ఆ క్రమంలో వారు తోసుకుంటూ తమ కుమారిడి పుస్తకాలపై పడటంతో అవి చిరిగిపోయాయన్నారు. దీంతో తమ కుమారుడు వారిని కోపంతో తిట్టాడని తల్లిదండ్రులు తెలిపారు. దీంతో వారు వెళ్లి పీఈటీకి చెప్పడంతో అతడు కోపంతో వచ్చి తమ కుమారుడిని కర్రతో విచక్షణారహితంగా కొట్టడంతో స్పృహ కోల్పోయాడన్నారు. విషయం బయట పడితే తమ పాఠశాలకు ఇబ్బందులని గ్రహించి సిబ్బంది మూర్ఛ వచ్చిందని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి తమకు సమాచారం అందించి అక్కడి నుంచి జారుకున్నారని వారు తెలిపారు. పిల్లలపై ఇలా విచక్షణారహితంగా దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ విషయంపై పాఠశాల కరస్పాండెంట్ రవిప్రకాష్‌రెడ్డిని ఆంధ్రజ్యోతి వివరణ కోరగా విద్యార్థిని మందలించామే కాని కొట్టలేదని తెలిపారు.

రైల్వే బోగి నిర్మాణ కర్మాగారం ప్రారంభం

కృష్ణ: తెలంగాణ రాష్ట్ర సరిహద్దు కర్ణాటక రాష్ట్రంలోని సైదాపూర్ కడెచూర్ గ్రామాల మధ్యన నిర్మించిన రైల్వే బోగి కోచ్X కర్మాగారాన్ని కేంద్ర రైల్వే శాఖమంత్రి సురేష్‌ప్రభు శుక్రవారం వీడియో కాన్ఫరెన్X్స ద్వారా జెండా ఊపి ప్రారంభించారు. స్థానికంగా ఉన్న శిలాఫలకాన్ని రాయిచూర్ ఎంపీ బీవీ నాయక్, ఎమ్మెల్సీలు అమర్‌నాథ్ పాటిల్, అమరేందర్ పాటిల్‌లు ప్రారంభించారు. రైల్వే కోచ్X కర్మాగారం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ బీవీనాయక్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీ మల్లికార్జున్X ఖర్గే మంజూరు చేసిన ఈ కర్మాగారాన్ని 147ఎకరాల విస్తీర్ణంలో రూ.80కోట్లతో కర్ణాటక ప్రభుత్వం నిర్మించగా నేడు ఎన్డీయే ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. కర్ణాటక, హైదరాబాద్ ప్రాంతాల్లోని కార్మికులకు ఈ రైల్వే కోచ్X కర్మాగారంలో ఉపాధిని కల్పిస్తామన్నారు. ఇక్కడ 470 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కర్మగారం ద్వారా భూములు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగమిచ్చి ఆదుకోవాలని ఎంపీ నాయక్ రైల్వే ఉన్నత అధికారులను కోరారు. కార్యక్రమంలో రైల్వే కోచ్X అధికారులు విజయ్ ప్రతాప్‌సింగ్, తాలుకా, జిల్లా పంచాయతీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటినుండొక సర్దార్ సర్వాయి పాపన్న రావాలి

- జయంతి వేడుకలో ఆంజనేయులు గౌడ్

గద్వాల రూరల్: రాజుల పాలనను ఎదిరించి ఒక్కొక్క కోటను జయించి గోలుకొండను కొట్టిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వారసులముగా ప్రతి ఇంటి నుంచి ఆయన స్ఫూర్తితో ఒకరు ముందుకొస్తే ఇక్కడి బంగ్లాలను బద్దలు కొట్టి ఆత్మగౌరవాన్ని కాపాడిన వారమవుదామని బీసీ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆంజనేయులు గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జోగుళాంబ గద్వాల జిల్లా జమ్మిచేడు గ్రామ సమీపంలోని సీఎన్‌జీ ఫంక్షన్ హాల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. దీపాలు వెలిగించి పూలమాలు వేసి నివాళ్లులు అర్పించారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షతన వహించిన డాక్టర్ ఆంజనేయులుగౌడ్, ముఖ్య అతిథి కవి, గాయకుడు జయరాజ్‌లు మాట్లాడుతూ 400 ఏళ్ల క్రితం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ రాజ్యాధికారం చేపడితేనే పేదలకు సాయం చేయవచ్చని గ్రహించి రాజరిక వ్యవస్థను బొంద పెట్టడానికి 12మంది మిత్రులతో పోరాటం చేశారని వివరించారు. రాజ్య పరిపాలనలో మహిళలపై అత్యాచారాలు, కులవృత్తులపై పన్నులను సహించలేక చేసిన పోరాటంలో 12మంది నుంచి ప్రారంభమై12వేల మంది వరకు సైనికులు తయారై ఒక్కక్క కోటను జయిస్తూ వచ్చిన ఆయన కోల్కొండ కోటను జయించాడని వివరించారు. 8నెలలు కోల్కొండను పాలించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను ఎదిరించడానికి ఢిల్లీ నుండి పాద్‌షా 50వేల మంది సైనికులను పంపించి యుద్ధం చేయించాడని, ఆ యుద్దంలో ఓడిపోకూడదని తనంతకు తానే కత్తితో గొంతుకోసుకొని మరణించిన గొప్ప యోధుడు పాపన్న అని వివరించారు. వారసులుగా ఆయన స్ఫూర్తిని తీసుకొని ముందుకు పోదామని పిలుపునిచ్చారు.

ఆత్మగౌరవం కోసం బంగ్లాను బద్దలు కొడుదాం

తెలంగాణ రాష్ట్రం అంతా నడిగడ్డ వైపు చూస్తున్నది. 52ఏళ్ల నుండి ఒకే కుటుంబ పాలనకు పట్టం కడుతున్న ప్రజలకు ఆత్మగౌరవం లేదా అని.. మనకు అభివృద్ధికాదు ఆత్మగౌరం ముఖ్యం. దానిని కాపాడుకోవడానికి కలిసి నడుద్దాం.. బంగ్లాను బద్దలు కొడుదాం.. ఇందుకు మనం కత్తి పట్టాల్సిన పనిలేదు నోరు విప్పుదాం.. వారి దోపిడీని వివరిద్దాం అని వివరించారు. వేలకోట్ల కాంట్రాక్టులను దక్కించుకొని దోపిడీ చేస్తున్నారన్నారు. ఆపద వస్తే అర్ధరాత్రి ఫోన్‌చేస్తే మీ ఇం టిముందు వాలిపోతానని హామీ ఇచ్చారు. దేశంలో 14లక్షల ఉద్యోగాలుంటే అందులో 6శాతం మంది కూడ బీసీ లు లేరని వివరించారు. కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, గట్టుతిమ్మప్ప, అంపయ్య. రామలింగేశ్వర కాంప్లే, బల్గెర నారాయణ రెడ్డి, గణేష్, రాములు, బీజాపురం ఆనంద్, శేషంపల్లి నర్సింహులు, అభిలాష్, వాల్మీకి, వినోదాచారి, మన్యం, బికె వెంకటేష్, అచ్చన్నగౌడ్, శ్రీధర్ గౌడ్, హరిప్రసాద్‌గౌడ్, కిశోర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



సర్దార్‌పాపన్నగౌడ్‌కు నివాళి అర్పిస్తున్న నాయకులు

ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

పెంట్లవెల్లి: కృష్ణానదినుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ వెంకటరమణ అన్నారు. శుక్రవారం జటప్రోల్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన రైతు కమిటీ ఆధ్వర్యంలో ఐదుగురితో కమిటీని ఏర్పాటుచేశారు. ఎవరైనా ఇసుకను తరలిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఉప సర్పంచ్ నూర్ పాష, రైతు కమిటీ నాయకులు నాగి రెడ్డి, విఆర్వో కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : నేనేరాజు నేనే మంత్రి

సమయ పాలన ప్రకారం బస్సులు నడపాలి

ముక్కిడిగుండం(కొల్లాపూర్ రూరల్): సమయ పాలన ప్రకారం ముక్కిడిగుండం గ్రామానికి బస్సులను నడపాలని డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి నల్లవెల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కొల్లాపూర్ ఆర్టీసీ డిపో అధికారులకు బస్సులను నడపాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముక్కిడిగుండం, నార్లాపూర్, లచ్చునాయక్‌తండా, గేమ్యానాయక్‌తండా, సున్నపుతండా, వడ్డేగుడిసెలు, బోడబండతండా, ఎల్లూరు గ్రామాలకు చెందిన విద్యార్థులు బస్సులు సమయపాలనకు రాకపోవడంతో విద్యార్థులు బడులకు చేరుకోలేకుంటున్నార న్నారు. ఆయా గ్రామాలకు ప్రతిరోజు ఉదయం 6కు, 8కు, 10గంటలకు సాయంత్రం 5కు, రాత్రి 7గంటలకు బస్సులు నడపాలని వారు కోరారు. సోమవారం నుంచి బస్సులను నడిపేందుకు చర్యలు తీసుకుటాం అని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు రాజు, గ్రామస్థులు మణినాయక్, రాములు, నరేష్, శంకర్, రాము, మల్లయ్య, కురుమయ్య, రామకృష్ణ, నరేందర్, నాగరాజు, మల్లేష్, రమేష్, అంజనేయులు, ఆశన్న, కొంగరిబాబు, సాయికుమార్, పరమేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

'మైనార్టీ సంక్షేమ శాఖాధికారిపై చర్యలు తీసుకోవాలి'

కొల్లాపూర్ రూరల్: బాధ్యతాయుత పోస్టులో ఉండి పబ్లిక్‌గా బార్‌లో కాంట్రాక్టలతో కలిసి మద్యం సేవించిన జిల్లా మైనార్టీ శాఖాధికారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు డి.శేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కొల్లాపూర్ ఆర్ఐ రాజేశ్వరికి ఎస్ఎఫ్ఐ నాయకులు హరికృష్ణ, రవిలతో కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు వసతిగృహాలకు సరఫరా చేసేవారితో కుమ్మక్కు కావడంతోనే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడమే కాక తక్షణమే వసతిగృహాల్లో భోజన మెనూపై విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆ అధికారిపై చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనకుదిగుతామని వారు హెచ్చరించారు.

విద్యార్థులకు పతంజలి శీతలపానీయాల పంపిణీ

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రుబెల్లా టీకాలు వేయించుకున్న విద్యార్థులకు పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షుడు అర్జున్ గౌడ్ శుక్రవారం ఆ సమితి శీతలపానీయాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ్‌దేవ్‌బాబా ఆదేశం మేరకు రుబెల్లా వ్యాధి టీకాలు వేయించుకున్న ప్రతి విద్యార్థికి పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట్ల సురేందర్ ఎంపీటీసీ పల్లె నాగరాజు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, ప్రధానోపాధ్యాయుడు సురేందర్‌గౌడ్, వార్డు సభ్యులు ఎర్ర శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ హన్మంత్, ఉపాధ్యాయులు నరసింహ, మధు సూధన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

'కమలేష్‌చంద్ర కమిటీ రిపోర్టును అమలు చేయాలి'

పెంట్లవెల్లి: కమలేష్‌చంద్ర కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలని శుక్రవారం మండల కేంద్రంలోని తపాలా కార్యాలయం ముందు గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులకు పని గంటలకు తగు గుర్తింపు ఇచ్చి సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలన్నారు. తపాలా ఉద్యోగులను టార్గెట్ పేరుతో వేధించడం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సయ్యద్‌పాష, శేఖర్, జాఫర్, కిషోర్, ఆస్మద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల షాప్‌లపై ఆకస్మిక తనిఖీ

కొల్లాపూర్: పట్టణంలోని ఎరువుల షాప్‌లపై శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. శబరి ఫర్టిలైజర్, మన గ్రోమోర్ షాప్‌ల్లో రికార్డులను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఎరువులను విక్రయిస్తే రైతులకు తప్పనిసరిగా రశీదివ్వాలని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు ఎరువులను అమ్మితే చర్యలు తప్పవని నిర్వాహకులను హెచ్చరించారు. ఈ తనిఖీల్లో కల్వకుర్తి ఏడీఏ శ్రీనివాస్‌రాజ్, కొల్లాపూర్ ఏడీఏ రవి నాయక్, కొల్లాపూర్ ఏవో నాగరాజు, వంగూరు ఏవో తనూజ, వెల్దండ ఏవో మంజుల, పెంట్లవెల్లి ఏవో నరేష్‌లు ఉన్నారు.

పెంట్లవెల్లిలో:

మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాఫ్‌లల్లో శుక్రవారం కొల్లాపూర్ ఏడిఏ అధికారి రవి, కల్వకుర్తి ఏడిఏ శ్రీనివాస రాజులు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు విక్రయించే ఎరువులు, విత్తనాలు నాణ్యత లోపించ రాదు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మంజుల, నరేష్, తనూజ పాల్గొన్నారు.

అందుబాటులో జింకు సల్ఫేట్

కోడేరు: మండల వ్యవసాయ కార్యాలయంలో జింక్‌సల్ఫేట్ అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి శ్రీరాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి 2.5 టన్నులు జింకు సల్ఫేట్ వచ్చిందని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలి

- కొల్లాపూర్‌లో భారీగా మోటార్ సైకిల్ ర్యాలీ
- పాపన్నకు నాయకుల ఘన నివాళి


కొల్లాపూర్‌లో బైక్ ర్యాలీలో గౌడ సంఘం నాయకులు


పెద్దకొత్తపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేస్తున్న నాయకులు

కొల్లాపూర్: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను కొనసాగిద్దామని గౌడసంఘం నాయకులు పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న 367 జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కొల్లాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం మండల అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి ఆర్ అండ్ బీ అతిథి గృహ ఆవరణకు చేరుకుని అక్కడ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథి మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యక్తిగత కార్యదర్శి జేవి.రామారావు మాట్లాడుతూ గౌడ కులస్తుల సమస్యలను మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. వెంకటస్వామిగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం గౌడ కులస్తులకు న్యాయం చేయాలని, ఆర్థిక, రాజకీయ, ఉపాధి రంగాల్లో వెనకబడిన గౌడ కులస్తులకు న్యాయం చేయాలన్నారు. అనంతరం తమ డిమాండ్లను సభలో వ్యక్త పరిచారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు దగాడల సుదర్శన్ గౌడ్, గౌరవ సలహాదారు పి.వెంకటస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ గౌడ్, నాయకులు పుల్లయ్యగౌడ్, నాగరాజు గౌడ్, శ్రీదేవిగౌడ్, నరేందర్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, ఉశన్న గౌడ్, రామన్ గౌడ్, ఉమాపతిగౌడ్, గోవింద్‌గౌడ్, లక్ష్మీనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలి

అర్హులైన కార్మికులకు డబుల్‌బెడ్ రూం ఇండ్లను కేటాయించాలని కోరుతూ వరిదేల కల్లు సొసైటీ సభ్యులు శుక్రవారం ఆర్ఐ రాజేశ్వరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రంలో ప్రభుత్వం ఈత చెట్ల పెంపకం కోసం పది ఎకరాల స్థలాన్ని కేటాయించాలని, 50 సంవత్సరాలు నిండిన వారికి నెలకు ఐదు వేల రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలని, మరణించిన గీతకార్మికుడి భార్యకు రూ.3వేలు పింఛన్ ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన వారికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కార్పొరేషన్ నుండి లోన్ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం పట్టణంలో ఎన్టీఆర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌చిత్రపటానికి పూల మాల లు వేసి నివాళ్లు అర్పించారు. పబ నాగరాజుగౌడ్, మాచ ర్ల చంద్రయ్యగౌడ్, పబ బాలయ్యగౌడ్, గౌరం వెంకటయ్య గౌడ్, రసాల శ్రీనివాస్‌గౌడ్, సురగొని సురేందర్‌గౌడ్, పబ ఎల్లగౌడ్, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

పాపన్న ఆశయాలను కొనసాగించాలి

పెద్దకొత్తపల్లి: ప్రతి ఒక్కరు సర్దార్ సర్వాయిపాపన్న ఆశయాలను కొనసాగించాలని గీతకార్మిక సంఘం మండల అధ్యక్షుడు నారాయణగౌడ్ అన్నారు. శుక్రవారం పెద్దకొత్తపల్లి బస్టాండ్ చౌరస్తాలో సర్వాయి పాపన్న చిత్రపటాన్ని ఏర్పాటుచేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా గౌడ కులస్తుల తలరాతలు మారడం లేదన్నారు. గౌడ కులస్తులు హక్కుల కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అశోక్‌గౌడ్, బక్కన్నగౌడ్, ఉదయ్ గౌడ్, వెంకటేశ్వరగౌడ్, నాగరాజుగౌడ్, రామ్ చందర్‌గౌడ్, రాజుగౌడ్, బాబుగౌడ్, శంకర్ గౌడ్, మోహన్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌పాల్గొన్నారు.


మైలారంలో పాపన్నకు నివాళి అర్పిస్తున్న రామన్ గౌడ్, భాస్కర్‌గౌడ్

పిల్లలకు టీకాలు వేయించాలి

పెద్దకొత్తపల్లి: 9 నెలల నుంచి 15 ఏండ్ల పిల్లలందరికి రుబెల్లా టీకాలను వేయించాలని ఎంపీపీ వెంకటేశ్వరావు, జడ్పీటీసీ సింగారం వెంకటయ్యలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు రుబెల్లా టీకాలను వేశారు. కార్యక్రమంలో యంఈవో శ్రీనివాసులు, మండల వైద్యాధికారి మౌనిక, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ శారధ, ఎఎన్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి'

పెద్దకొత్తపల్లి: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేవైఎం నాయకులు శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు లింగస్వామి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముస్లింల ఓటు బ్యాంకు కోసం తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించడం లేదన్నారు. ఇప్పటికైన టీఆర్ఎస్ ప్రభుత్వం విమోచనదినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు సిద్దార్థ, రాజు, శివ, రాములు, రమేష్ రాథోడ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: సెప్టెంబర్ 17ను ప్రభుత్వం తెలంగాణ విమోచన దినంగా ప్రకటించాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు అశోక్‌నంద శుక్రవారం డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా ప్రకటిస్తామని ఇచ్చిన హామీని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజు, ప్రవీణ్, మల్లేష్, సాయి, నరసింహ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేవైఎం నాయకులు

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	: 9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్స్‌కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

సమస్యల పరిష్కారానికి కృషి

- తహసీల్దార్ వెంకటరమణ



పెంట్లవెల్లి: మండలంలోని అన్ని గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్నానని తహసీల్దార్ వెంకటరమణ శుక్రవారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

రేషన్‌బియ్యం పంపిణీలో అక్రమాలు జరుగుతున్నట్లు సమాచారం..?

బియ్యం పంపిణీలో ఇప్పటివరకు ఎలాంటి అక్రమాలు జరగలేదు. అక్రమాలకు తావు లేకుండా ప్రతి నెల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. అప్పుడప్పుడు రేషన్ షాప్‌లపై ఆకస్మిక తనిఖీలు చేస్తున్నాం. అక్రమాలకు పాల్పడినవారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం.

ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న ఫిర్యాదులపై ఎలా స్పందిస్తారు..?

కృష్ణానదినుంచి ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. ఎవరైన తరలిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని గ్రామ రైతు కమిటీ సభ్యులకు తెలిపాం. అదేవిధంగా వీఆర్వో, వీఆర్ఏలు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు.

ప్రజావాణి ద్వారా వచ్చే సమస్యలను పరిష్కారం చేస్తున్నారా..?

ప్రజావాణి ద్వారా వచ్చే సమస్యలను సత్వరమే సంబంధిత అధికారులకు ఇచ్చి సమస్యను పరిష్కారం చేస్తున్నాం. అలాగే రైతులు సమస్యలపై కార్యాలయానికి వస్తే వీఆర్వోకు దరఖాస్తు ఇచ్చి వారి సమస్యను పరిష్కరిస్తున్నాం.

సిబ్బంది కొరత ఎలా ఉంది..?

సిబ్బంది కొరత కార్యాలయంలో చాల ఉంది. ఇంకా ఐదుగురు వీఆర్వోలు, ఒక సీనియర్ అసిస్టెంట్‌ను నియమించాలి. సిబ్బంది కొరత ఉన్నా ప్రజలనుంచి వచ్చే వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తునే ఉన్నాం.

భక్తిశ్రద్ధలతో శ్రావణ పూజలు

మహబూబ్‌నగర్ టౌన్: శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా పట్టణంలో పలు దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక రేణుక ఎల్లమ్మ దేవాలయం, లక్ష్మీనర్సింహస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి, వెంకటేశ్వర్‌స్వామి దేవాలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు భక్తులకు ఏర్పాటు చేశారు.



మహబూబ్‌నగర్

తిరుమల	ఫిదా
బాలాజీ	లై
వెంకటాద్రి	ఫిదా
వెంకటేశ్వర గోల్డ్	నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	ఆనందోబ్రహ్మ
మహేశ్వరి	ప్రతిక్షణం
శ్రీకృష్ణ	టాయిలెట్

కూరగాయల ధరలు



టమాట	50	క్యాప్సికమ్	48
వంకాయ	34	దొండకాయ	24
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	40	బిర్నీస్	40
బెండ	24	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	40	చామగడ్డ	40
చౌళకాయ	24	ఆలుగడ్డ	16
క్యాబేజి	24	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	30

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కోతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	04

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

విద్యుత్ అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆపరేషన్ డీఈ	
మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్ఈ మహబూబ్‌నగర్	- 9440813414

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804

జిల్లాలో మొబైల్ హెల్త్‌టీమ్‌లు

- 23, 24న హెల్త్ క్యాంపులు
- కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్: రోగులకు మరింత వైద్యసేవలందించేందుకు జిల్లాలో హెల్త్‌క్యాంపులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ అన్నారు. అందులో భాగంగానే ఈ నెల 23న మహబూబ్‌నగర్, 24న నారాయణపేటలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని అందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం కలెక్టర్ రెవెన్యూ సమావేశపు మందిరంలో ఏర్పాటు చేసిన రాష్ట్రీయ బాల స్వస్థియ కార్యక్రమాలపై వైద్యాధికారులు, పార్మాసిస్టులు, ఏఎన్ఎంలు, డీఈఐసీ సిబ్బందితో సమీక్షించారు. జిల్లాలో 12 మొబైల్ హెల్త్ టీమ్‌లు తిరుగనున్నాయన్నారు. రాష్ట్రీయ బాల స్వస్థియ కార్యక్రమంలో భాగంగా పుట్టిన పిల్లల నుంచి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లల వరకు వచ్చే జబ్బులను నిర్ధారణ చేసి చికిత్సఅందించాలని ఆదేశించారు. అంగన్‌వాడికి ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహించాలని, అవసరమైతే శస్త్రచికిత్సల నిమిత్తం డీఈఐసీ సెంటర్‌కు పంపించాలని సూచించారు. డీఈఐసీ సెంటర్‌లో 30 మంది వైద్యసేవలు అందిస్తున్నారని వారి సంఖ్య 50కి పెంచి, అంగన్‌వాడీ సెంటర్‌లలో నమోదు చేసుకున్న గర్భిణులు డీఈఐసీలో పరీక్షలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వికలాంగులు 366రూపాయలు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి అతనితో పాటు కుటుంబంలోని ఇద్దరు వ్యక్తులకు 2 లక్షల వరకు వైద్యసేవలు పొందటంలో వెసులుబాటు ఉందన్నారు. కార్యక్రమంలో నారాయణపేట సబ్‌కలెక్టర్ కృష్ణాదిత్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ హరిశ్చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

రోగులతో ఆప్యాయంగా మాట్లాడాలి

- బయటికి మందులు రాయొద్దు
- కొత్తగా వచ్చిన ఎస్ఆర్‌లతో సూపరింటెండెంట్ డాక్టర్ రాంకిషన్



ఐడీఎస్‌పీలో టెస్టుల గురించి వివరిస్తున్న సూపరింటెండెంట్

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): రోగులు ఆప్యాయంగా మాట్లాడాలని జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంకిషన్ అన్నారు. ఆస్పత్రికి కొత్తగా 23 మంది సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన వారితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, వసతులు, వైద్యుల మెరుగైన వైద్య సేవల వలన ప్రస్తుతం ఆసుపత్రికి చాలా మంది వస్తున్నారని తెలిపారు. అయితే వారితో ఆప్యాయంగా మాట్లాడి, వారి బాధలు విన్న తర్వాతే వైద్య చికిత్స ప్రారంభించాలని, అప్పుడే ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్యులపై నమ్మకం కలుగుతుందన్నారు. అదేవిధంగా ఒక్కరికి కూడా మందులు బయటికి రాయొద్దని, వివిధ రకాల వైద్య పరీక్షలు కూడా అవసరమైతేనే రాయాలని సూచించారు. అంతేకాకుండా డిజిటల్ ఎక్స్‌రే, సీటీ స్కాన్ సేవలను వినియోగించుకోవాలని, వాటి ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. సమయానికి ఆసుపత్రికి రావాలని, ఉండేందుకు క్వార్టర్స్ కూడా ఏర్పాటు చేయిస్తామన్నారు. అనంతరం ఆసుపత్రిలోని ప్రతి విభాగానికి తిరుగుతూ అవగాహన కల్పించారు. ఏఏ విభాగంలో ఎలాంటి వైద్య సేవలున్నాయి, వాటిని ఎలా వినియోగించుకోవాలనే విషయాలను తెలియజేశారు. అదే విధంగా ఆయా విభాగాల సిబ్బందిని కూడా పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డా. శ్రీనివాసరాజ్, గైనిక్ హెచ్‌వోడీ డా. రాధలతో పాటు వివిధ విభాగాల హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలలో బయోమెట్రిక్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ : జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలలో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంబంధిత ఎన్‌జీఓ ఆర్గనైజర్లతో సమీక్షించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే 3 - 6 సంవత్సరాల పిల్లల ఫొటోతో పాటు ఆధార్ కార్డు లింక్ చేసి బయోమెట్రిక్ హాజరును అమలు చేయవచ్చని ఎన్‌జీఓలు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. రికార్డులను కూడా సాఫ్ట్‌వేర్‌లో అనుసంధానం చేయవచ్చన్నారు. దీంతో టీచర్లు, హెల్పర్‌లు, పిల్లలు గర్భిణీ స్త్రీలు, బాలింతలు హాజరు, బయోమెట్రిక్ అనుసంధానం తదితరవన్నీ అమలు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ గోవిందరాజులు, అమూల్యాన్ ఫౌండేషన్ లీడ్‌మెన్, సీడీఎఫ్‌ఐ ఎన్‌జీఓ రామస్వామి, ప్రొగ్రామ్ మేనేజర్ సుంగ్‌ప్లాంగ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

రేపు మహాలక్ష్మి హోమం

మహబూబ్‌నగర్ టౌన్: మాస శివరాత్రిని పురస్కరించుకొని ఈ నెల 20న స్థానిక కుమ్మరివాడిలోని రుక్మిణి పాండు రంగస్వామి దేవాలయంలో ధర్మ వాహిని పరిషత్ ఆధ్వర్యంలో మహాలక్ష్మి హోమం నిర్వహించనున్నట్లు పరిషత్ ఉపాధ్యక్షులు జి. అనంతాచార్యులు, ప్రధాన కార్యదర్శి గంగాపురం రామకృష్ణశర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 8నుంచి 12 గంటల వరకు శ్రీ మహాలక్ష్మి హోమం, రుద్రాభిషేకం, స్థానిక మహిళలచే కుంకుమార్చన అనంతరం పట్టణ బ్రాహ్మణ సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఇరువింటి శ్రావణ్‌కుమార్‌శర్మచే ఆధ్యాత్మిక ప్రవచనాలు ఉంటాయన్నారు.

నేడు చిత్ర కళా ప్రదర్శన

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: దేవరకద్ర జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలు రూప వేసిన చిత్రాలను శనివారం జిల్లా కేంద్రంలో ప్రదర్శిస్తున్నట్లు కవి డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ వాగ్గేయకారుడు గోరేటి వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. కళాభిమానులు అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు.

21 నుంచి ఎన్టీఆర్ కళాశాలలో బ్యూటీథెరఫీ తరగతులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 21నుంచి బ్యూటీ థెరఫీ, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.బి.జైనాబ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హామెరాసాహిద్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. నెల రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ కోర్సులు పూర్తి చేసుకున్న తర్వాత టీటీసీ, బీఈడీ కోర్సులు చేసే అభ్యర్థులకు ఎంతో ఉపయోగపడుతుందని వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు.

20న రాజీవ్ జయంతి

రాజేంద్రనగర్: ఈనెల 20న రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని డీసీసీ ప్రచార కార్యదర్శి సీజ బెనహర్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అన్ని మండలాలు, గ్రామాల్లో పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9 గంటలకు నిర్వహించే వేడుకలకు పార్టీ శ్రేణులు అధికసంఖ్యలో తరలిరావాలన్నారు.

'సర్దార్‌సర్వాయి పాపన్న పోరాటం మరువలేనిది'

రాజేంద్రనగర్: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సర్దార్ సర్వాయి పాపన్న విరోచిత పోరాటం చేశారని, ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని గౌడ సేవాసమితి జిల్లా అధ్యక్షుడు, అడ్డాకుల జెడ్పీటీసీ జి రామన్ గౌడ్ అన్నారు. సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని శుక్రవారం తెలంగాణ చౌరస్తాలో గౌడ సేవాసమితి, గౌడసంఘం ఆధ్వర్యంలో పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా గౌడసేవాసమితి అధ్యక్షుడు రామన్ గౌడ్, గ్రంథాలయసంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, గౌడసంఘం జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌కుమార్‌గౌడ్, గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర నేత రామకృష్ణగౌడ్ మాట్లాడారు. సంకల్పబలంతో సామాన్యుడు కూడా రాజ్యమేలతాడని నిరూపించిన ధీరుడని, బహుజనులు సైన్యాధిపతులుగా చేసుకున్న ఘనత ఆయనదేనని చెప్పారు. నాయకులు కరుణాకర్‌గౌడ్, రాజయ్య, సత్యనారాయణగౌడ్, కృష్ణయ్య గౌడ్, కుర్మయ్యగౌడ్ పాల్గొన్నారు.



సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న గౌడనేతలు

కేజీబీవీ, యూఆర్ఎస్‌ల పరిశీలన

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏఎస్‌పీడీ భాస్కర్‌రావు శుక్రవారం యూఆర్ఎస్‌ను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. అక్కడ ఎంత మంది విద్యార్థులు ఉన్నారు. వారికి నాణ్యమైన భోజనం అందిస్తున్నారా.. విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నారా.. అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఈఓ సోమిరెడ్డి, వనపర్తి డీఈఓ సుశిందర్‌రావు, సెక్టోరియల్ అధికారులు హేమచంద్రుడు, అప్పలాద్రి ఉన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ మండల పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన కేజీబీవీని ఏఎస్‌పీడీ భాస్కర్‌రావు పరిశీలించారు. అక్కడ విద్యార్థుల వివరాలను, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.

అప్పన్నపల్లిలో నేడు కాషాయం జెండా ఆవిష్కరణ

అప్పన్నపల్లి (మెట్టుగడ్డ): పట్టణ శివారులోని అప్పన్నపల్లి బ యన్న గుట్టపై శనివారం కాషాయం జెండా ఆవిష్కరణ కార్య క్ర మాన్ని నిర్వహించనున్నట్లు టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగేష్ తె లిపారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ హాజరు కాను న్నారన్నారు. ప్రతి ఏడాది శ్రావణ మాసం చివరి శనివారం రోజున గ్రామస్తులు ఈ గుట్టపైకి వెళ్లి అక్కడ కొలువుతీరిన బయన్న, చౌడే శ్వరి మాతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తారన్నారు.

గణపతిబొప్పా.. ఇక్కడ దొరికేనప్పా

- ట్రెండ్‌కు అనుగుణంగా విగ్రహాల తయారీ
- ఏనుగొండలో జోరుగా సాగనున్న విక్రయాలు

మెట్టుగడ్డ: వినాయక చవితి ఉత్సవాలు వచ్చాయంటే చాలు... నెల రోజుల నుంచి చందాలు వసూలు చేయడం, మంటపాల తయారీలపై యువత నిమగ్నమై ఉంటారు. దీంతో పాటు ఆరు నెలల ముందునుంచే విగ్రహాల తయారీదారులు కూడా కొత్త కొత్త విగ్రహాలను తయారు చేసే పనిలో ఉంటారు. మారుతున్న ట్రెండ్, అభిరుచులకు అనుగుణంగా విగ్రహాల తయారీపై దృష్టి సారిస్తుంటారు. అయితే అలాంటి విగ్రహాలను తయారు చేసి విక్రయించే ప్రాంతాల్లో ఏనుగొండ ప్రధానంగా చెప్పవచ్చు. ఈ ప్రాంతంలో దాదాపు 6చోట్ల విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తారు. ఏనుగొండతో పాటు పద్మావతి కాలనీ బ్యాంకు ముందు లక్ష్మీనగర్ కాలనీలో రెండు చోట్ల కూడా ఈ విగ్రహాల తయారీదారులు ఉన్నారు. వీరంతా రాజస్తాన్ రాష్ట్రానికి చెందిన వారు. కొందరు ఒకే



విగ్రహాలకు రంగులు వేస్తున్న కార్మికులు



ఆకర్షనీయంగా తయారు చేసిన విగ్రహాలు

కుటుంబానికి చెందిన అన్నదమ్ములు కాగా మరికొందరు బంధువులున్నారు. దాదాపు 10 కుటుంబాలు ఈ విగ్రహాల తయారీపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రధానంగా ఈ ఏడాది కొత్త కొత్త రూపాలతో వినాయక విగ్రహాలు వచ్చాయి. ఈ విగ్రహాల తయారీ కోసం రాజస్థాన్ నుంచి ఖడియా మట్టిని కొనుగోలు చేస్తున్నారు. ఇది వరకు పీవోపీ పిండితో విగ్రహాలు తయారు చేసేవారు. కాని పీవోపీ ద్వారా కొన్ని సమస్యలు వస్తున్నాయని ప్రచారం సాగింది. అంతేకాకుండా ప్రభుత్వం కూడా పీవోపీ విగ్రహాలను నిరాకరిస్తుంది. దీంతో ఈ ఖడియా మట్టితో విగ్రహాలు తయారు చేస్తు న్నారు. ఇందులో మట్టితో పాటు పీవోపీ లాంటి పౌడర్ కలిపి ఉంటుంది. ఇది నీళ్లల్లో త్వరగా కరిగే గుణం ఉండడంతో ఈ మట్టితో విగ్రహాలను తయారు చేస్తున్నారు. అదేవిధంగా రంగులు, విగ్రహాలకు వినియోగించే సాంచను హైదరాబాద్ నుంచి తెస్తున్నారు. ఖడియా మట్టితో పాటు కలిపే టెంకాయ నారను స్థానికంగా కొనుగోలు చేస్తున్నారు. ఈ ఏడాది విగ్రహాల రూపాలలో అనేక రకాలైనవి వచ్చాయి. గతంలో మాదిరిగా సినిమాలు, హీరోల రూపాలతో కాకుండా దేవుళ్ల రూపాలతోనే విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఏనుగొండ, పద్మావతి కాలనీలలో విగ్రహాల తయారీ పూర్తయ్యింది. ప్రస్తుతం రంగులు వేస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వాటి ధరలు కూడా పెంచారు. జీఎస్టీ రావడం, ముడిసరకుల ధరలు పెరగడంతో విగ్రహాల ధరలు కూడా పెంచేశారు. పద్మావతి కాలనీలో రూ. 3 వేల నుంచి రూ. 10 వేల వరకు విగ్రహాలు లభ్యమవుతున్నాయి. అదేవిధంగా ఎస్వీఎస్ ఆసుపత్రి ప్రాంతంలో ఒక్కో విగ్రహం రూ. 2,500 నుంచి రూ. 7వేల వరకు ధరలు నిర్ణయించారు. అంతేకాకుండా ఎస్వీఎస్ ప్రాంతంలోనే కొత్తరకాలు అందుబాటులో ఉన్నాయి.

మహబూబ్‌నగర్ అర్బన్ ,రూరల్‌లో 84 అంగన్ వాడీ పోస్టులు

మహబూబ్‌నగర్ టౌన్: మహబూబ్‌నగర్ ప్రాజెక్టు పరిధిలోని మహబూబ్‌నగర్ అర్బన్ , రూరల్ ఏరియాలలో 84 అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకి అధికారులు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ నెల 24లోపు ఆన్ లైన్ లో నమోదు చేసుకొని సంబంధిత కార్యాలయంలో దరఖాస్తును ఇవ్వాలని ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని అధికారులు ఉత్తర్వులో పేర్కొన్నారు.

22న నెట్‌బాల్, త్రోబాల్ క్రీడాకారులకు ఎంపికలు

మహబూబ్‌నగర్ క్రీడలు: మహబూబ్‌నగర్, గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాలకు చెందిన అండర్ - 14, -17 నెట్‌బాల్, త్రోబాల్ క్రీడాకారుల ఎంపిక ఈ నెల 22న నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి హన్మంతుగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ క్రీడామైదానంలో 22న ఉదయం 9 గంటలకు బాలబాలికల ఎంపిక ఉంటుందన్నారు. నాలుగు జిల్లాల వ్యాయామ ఉపాధ్యాయులు ఆసక్తి గల క్రీడాకారులను పాఠశాల బోనోఫైడ్, ఇతర ధ్రువపత్రాలను తీసుకొని సకాలంలో హాజరయ్యే విధంగా చూడాలని ఆయన కోరారు.

‘ వ్యవసాయశాఖలో విలీనం చేయొద్దు ’

కలెక్టరేట్: వీఆర్‌ఏ, వీఆర్‌ఓలను వ్యవసాయశాఖలో విలీనం చేయొద్దని సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎన్ .గోవిందు, పి.విజయ్‌కుమార్, డి.సాయన్న, కె.వెంకటయ్యలు డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలంగాణ విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేసింది.

29, 30న మున్సిపల్ కార్మికుల టోకెన్ సమ్మె

పాలమూరు: ఆగస్టు 29, 30వ తేదీల్లో మున్సిపల్ కార్మికులు టోకెన్ సమ్మె చేపడుతున్నట్లు జిల్లా కార్యదర్శి ఎర్ర నరసింహులు తెలిపారు. శుక్రవారం మహబూబ్‌నగర్ మునిసిపాలిటీ కమిషనర్‌కు సమ్మెనోటీసును అందజేశారు. తెలంగాణ మునిసిపాలిటీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపుమేరకు సమ్మెలో పాల్గొంటున్నట్లు చెప్పారు. కమిషనర్‌ను కలిసినవారిలో రాష్ట్ర అధ్యక్షుడు ఖమర్‌అలీ, కార్మికులు తదితరులున్నారు.

మెకాలే విద్యావిధానాన్ని తొలగించాలి

- ఎన్ సీఈఆర్‌టీ సభ్యుడు మురళీమనోహర్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: దేశంలో మెకాలే విద్యావిధానాన్ని ప్రభుత్వం వెంటనే తొలగించాలని ఎన్ సీఆర్‌టీ సభ్యులు మురళి మనోహర్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఏబీవీపీ ఆధ్వర్యంలో అభ్యాసవర్గ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో వ్యక్తిగత నైపుణ్యాలు లోపిస్తున్నాయని, వెంటనే మెకాలే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు యాదగిరి, రాష్ట్ర వర్కింగ్ కమిటి సభ్యులు కోటకొండ రాము, జిల్లా కన్వీనర్ శ్రీధర్, శివకుమార్,బాలకృష్ణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

దసరా సెలవుల్లో పదోన్నతులు కల్పించాలి

- ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు వేగవంతం చేయాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు సంబంధించిన ఏకీకృత సర్వీస్‌రూల్స్ అమలు వేగవంతం చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.రఘురాం రెడ్డి, జి. నారాయణగౌడ్ ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. దశబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రూల్స్‌కు రాష్ట్రపతి ఉత్తర్వులు ద్వారా మార్గం సుగుమం అయిన దాన్ని ఇంకా ఆలస్యం చేయకుండా వచ్చే దసరా సెలవుల్లో ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకుందాం: డీఎస్పీ

మహబూబ్‌నగర్ క్రైం: గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని డీఎస్పీ భాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ నిర్వాహకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 25 నుంచి గణేష్ ఉత్సవాలు జరగనున్నందున నిర్వాహకులు నిబంధనల మేరకు గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, ముందుగా పోలీసులచే అనుమతి తీసుకోవాలన్నారు. మైక్‌లను నిర్ణయించిన సమాయానికి బంద్ చేయాలని, వీటికోసం అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద నిర్వాహకులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, విద్యుత్ విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. మండపాల వద్ద పోలీస్ బందోబస్తును ఏర్పాటుచేస్తామని, ఇందుకు సహకరించాలని కోరారు. నాయకులు రాజేశ్వర్, మద్ది అనంత్ రెడ్డి, కె రాములు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు యెర్రంశెట్టి రామకృష్ణ, రాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి సంక్షేమ పథకాలు

- సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

పాలమూరు: తెలంగాణ ప్రభు త్వం ముమ్మాటికి మత్స్యకారుల ప్రభుత్వమని మత్స్య పా రిశ్రామిక సహాకార సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో ఏర్పాటు చేసిన అత్యవసర సర్వసభ్య సమావేశానికి నిర్వహించారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబగద్వాల జిల్లాలకు చెందిన ప్రాథమిక సహాకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, మత్స్యశాఖ అధికారులు 291మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారులకు చేయూతనిచ్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటోందన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి సంక్షేమానికి 32న పథకాలను అమలు చేస్తోందన్నారు. అలాగే పలు అంశాలపై చర్చించారు. ఉపాధ్యక్షులు ఈదప్ప, జిల్లా మత్స్యశాఖ అధికారి ఖదీర్ అహ్మద్, నాగులు, యం.డి అంజప్ప డైరెక్టర్లు హాజరయ్యారు. అనంతరం అడ్వైజింగ్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె

- సెర్ఫ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ ఫరూక్

టీడీగుట్ట: తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు నిరవధిక సమ్మెను చేస్తామని సెర్ఫ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.డి.ఫరూక్ అన్నారు. రెండవ రోజు శుక్రవారం పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపం వద్ద మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. గద్వాల్, మహబూబ్ నగర్ జిల్లాల మండల స్థాయి ఉద్యోగులు అకౌం టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు, నిరసన చేశారు. 12ఏళ్ళుగా పనిచేస్తున్న మమ్మల్ని పట్టించుకోవడం లేదని, ఏ ప్రభుత్వం వచ్చినా గుర్తించడం లేదని వాపోయారు. సమ్మె రాష్ట్ర కమిటి పిలుపు మేరకు నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగ భద్రత, కనీసవేతనం మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులతో పాటు పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సంధ్య, మహేష్, కవిత పాల్గొన్నారు.

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▶..........................
2. SGNI ▶..........................
3. FTLI ▶..........................
4. CPYO ▶..........................

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▶..........................
2. వేశంమాన ▶..........................
3. కాగారారం ▶..........................
4. వాదేయంల ▶..........................

చెప్పగలరా?



ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని
విషయం గురించి
మాట్లాడటం అంటే -
నీ అవివేకాన్ని
బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి



World Photography Day



స్మైల్ ప్లీజ్





ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'.
ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు.
'ఫొటోగ్రఫీ' అంటే..
కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫోరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

❖ 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యూజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.

❖ మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పూర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్



1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్




టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?
రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.
టీచర్ : !!!!!!!!!!



క్రాస్ వర్డ్

music editing sound reports voice weather sports announce



జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1.విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. **'LIMIT' కు సరైన కోడ్?**
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు
2. **'ATTENTION' కు సరైన కోడ్?**
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు
3. **'LOVE' కు సరైన కోడ్?**
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు
4. **'UNIT' కు సరైన కోడ్?**
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు
5. **MOVE కు సరైన కోడ్?**
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు
6. **4, 22, 108, 430, 1288, -----------**
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547
7. **8, 3, 2, 3, 10, -------**
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96
8. **10, 9, 20, 57, 232, ---------**
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150
9. **85, 40, 69, 54, 72, 14, 56, ---------**
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30
10. **13, 18, 31, 49, 80, -------**
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219
11. **కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?**



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10
12. **a - c - cb - ab - cab - ba - ca -**
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు
13. **a - c - bc - acda - da - ca - cd**
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు
14. **UZ, OR, IL, EH, -------**
ఎ) AF బి) FA సి) EB డి) BE
15. **AAZ, BDX, DIT, HPN, -----------**
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP
16. **క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: --------**
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు
17. **రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------**
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి


18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న
19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36
20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG
21. **ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు
22. **పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?**
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

23. **A కి Z ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ
24. **Q కి K ఏమవుతారు?**
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు
25. **M కి C ఏమవుతారు?**
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన
26. **సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు
27. **ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు
28. **వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?**
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు
29. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?**


5	9	17
32	63	125
86	171	?

ఎ) 346 బి) 348 సి) 341 డి) 382
30. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి**




ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. **గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) K బి) I సి) E డి) B
32. **గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) G బి) D సి) F డి) E
33. **క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) L బి) H సి) D డి) K
34. **గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) C బి) A సి) K డి) J
35. **కేవలం గాయకులను సూచించే అక్షరం?**
ఎ) B బి) D సి) I డి) A
36. **P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?**
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54
37. **A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి**
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23
38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F
39. **FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?**
ఎ) H బి) N సి) R డి) F
40. **ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?**
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45
41. **లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?**
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై
42. **పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?**
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు
43. **కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?**
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు
44. **ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?**
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

		13) బి	21) సి	29) సి	37) ఎ
		14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
1) బి	7) సి	15) సి	23) సి	31) బి	39) ఎ
2) ఎ	8) ఎ	16) బి	24) డి	32) డి	40) ఎ
3) సి	9) డి	17) సి	25) బి	33) ఎ	41) సి
4) ఎ	10) బి	18) డి	26) ఎ	34) సి	42) ఎ
5) ఎ	11) బి	19) సి	27) సి	35) డి	43) సి
6) బి	12) ఎ	20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 30
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఏఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్ లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ , ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్ , ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్ పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్ స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్ద్రోపొడా డి) మొలస్కా

2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం

3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త

4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్

5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి

6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు

7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు

8. పురుషుల్లో ఉండే ప్రోస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు

9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3

10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు

11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47

12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4

13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు

14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ

15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్

16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం

17. 'మస్కులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు

18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్

19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?



ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప

21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ

23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ

24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్

25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ

26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్ , మాలిగ్నెంట్ డి) ఏదీకాదు

27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ

28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం

29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా

30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్

31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70

32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం

33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)

34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు

35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు

36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్

37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్

38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6

40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్

41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ

42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్

43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ

44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్

45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్

46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?



ఎ) విటమిన్ -సి
బి) విటమిన్ -ఇ
సి) విటమిన్ -డి
డి) విటమిన్ -ఎ

47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్ -డి బి) విటమిన్ -సి
సి) విటమిన్ -కె డి) విటమిన్ -ఎ

48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు

49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ

50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జీఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్ లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్ , డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్ టి, జనరల్ మెడిసిన్ , మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్ .
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా

ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30

ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30

ASIAN CINEMAS ATTAPUR అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30

ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20

ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15

PRASADS 10.45,2.30,5.00,7.30,10.30

PVR CINEMAS INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00

PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00

PVR CINEMAS FROUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00

INOX GVK One Mall 11.15,1.00,4.10,7.25,10.40

INOX M.P. Mall 10.50,12.55,4.00,7.05,10.10

BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30

Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25

Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30

Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30

TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15

Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20

MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00

T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK MULTIPLEX L.B.NAGAR 11.00,4.30,7.30,10.00

ASIAN CINEMAS - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25

GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30

- వరంగల్ 12.45,3.55,7.05,10.15

SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC Cinemas **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

SVC Cinemas **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

PRASADS 11.00,2.00,7.45,10.45

PVR Cinemas Inorbit Mall మాదాపూర్ - 1.40,10.40

PVR Cinemas RK Complex బంజారాహిల్స్ - 10.50,4.10

PVR Cinemas Central Mall పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30

PVR Cinemas Froum Mall 11.05,4.20,7.30,10.45

INOX GVK One Mall ఎ/సి - 1.35,4.25,10.15

INOX M.P. Mall Kachiguda కాచిగూడ ఎ/సి - 4.30,10.30

Big Cinemas Ameerpet అమీర్‌పేట్ - 4.20,10.20

Big Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.20PM

Cinépolis Kukatpally ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40

Cinépolis CCPL - Malkajgiri ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40

Cinépolis Attapur అత్తాపూర్ 10.20,4.20,7.15

SVC Cinemas **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

Asian GPR Multiplex Kukatpally ఎ/సి - 10.50,4.30,10.20

Asian Cinemas Attapur 10.50,4.30,7.30

Asian Radhika Movieplex Kapra కాప్రా - 10.50,4.25,10.20

Asian Cine Square Uppal 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10

Miraj Cinemas ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

T² ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00

BVK Multiplex L.B.Nagar 11.00,2.00,10.20

Asian Cinemas హన్మకొండ - 10.40,4.30,10.25

Geetha Asian నిజామాబాద్ - 1.40,4.30,7.40

SVC Cinemas ఎ/సి - కరీంనగర్ 4.30,10.25

S2 Cinemas Warangal - వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 11.15,6.15

శివ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15

షా మల్టీప్లెక్స్ ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సి ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00



శ్రీమయూరి

70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15

లక్ష్మీకళా - మూసాపేట్	సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	ఎంక్యూబ్ - అత్తాపూర్

వెంకట్రామా - వరంగల్	పవన్ ఎ/సి - నిజామాబాద్	భువనేశ్వరి - ఐజా
రాజా డీలక్స్ - కరీంనగర్	సాయికృష్ణ - కోదాడ	కిన్నెరసాని - ఖమ్మం
బృందావన్ - వనపర్తి	అలంకార్ - సూర్యాపేట	శ్రీనివాస - తాండూర్
మహేశ్వరి - మహబూబ్‌నగర్	శ్రీనివాస - ఆమనగల్	SSV గణేష్ - షాద్‌నగర్
కృష్ణ ఎ/సి - సత్తుపల్లి	లక్ష్మీ ఎ/సి - శంకర్‌పల్లి	

Contact Nos. 9391013613 / 9849051354

నేడే చూడండి



దేవి

70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట్ 11.00,2.00

శివపార్వతి 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 1.00,3.30,8.15,10.45
PVR మాదాపూర్ 11.35,2.20,7.35,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 4.55,7.40,10.20
PVR కూకట్‌పల్లి 11.10,1.50,5.00,7.35,10.50
INOX బంజారాహిల్స్ 11.00,4.40,7.20,10.00
INOX - కాచిగూడ 10.20,5.25,9.50
Cinemax - అమీర్‌పేట్ 11.00,1.50,7.40
Cinemax ఎ/సి - శామీర్‌పేట్ 1.50,7.40
Cinépolis - కూకట్‌పల్లి 11.40,2.15,7.50
Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,2.20,7.55,10.45
Cinépolis - అత్తాపూర్ 11.10,2.00,7.35
Cine Planet ఎ/సి - కొంపల్లి 10.50,4.00,7.40
- దిల్‌సుఖ్‌నగర్ 11.40,2.20,7.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,9.15
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,4.50,7.50
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.50,4.50
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.40,10.40
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 1.50,7.40
MULTIPLEX BVK - ఎల్.బి.నగర్ 11.15,4.45,10.15
ASIAN శ్రీదేవిమాల్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,9.30
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 1.50,4.30,7.10
సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30,6.30,9.30
గంగా మల్టీప్లెక్స్ ఎ/సి - గడ్డిఅన్నారం 2.15,9.15
షెహన్ షా - హెచ్‌ఎంటి చింతల్ 11.30 AM
స్వప్న ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్ - వరంగల్	శ్రీదేవి 70 ఎ/సి - నిజామాబాద్
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	కృష్ణప్రియ ఎ/సి - కోదాడ
సాయికృష్ణ - కరీంనగర్	దుర్గా కళామందిర్ - జగిత్యాల
శ్రీనివాస - మహబూబ్‌నగర్	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం

నేడే చూడండి



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్
11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినీప్రైడ్ మల్టీప్లెక్స్ - మూసాపేట్

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

PRASADS PVR INOX Cinemax Cinemax Cinépolis Cinépolis Cinépolis Cine Planet ASIAN ASIAN ASIAN ASIAN ASIAN Cinetown MULTIPLEX BVK ASIAN ASIAN GEETHA ASIAN

Contact - 9296509333



శ్రీమయూరి

70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
6.15,9.15

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30


రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కొంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX BVK L.B.NAGAR ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

వినాయక చవితి శుభాకాంక్షలతో... "పెళ్ళిచూపులు" ఫేమ్
"విజయ్ దేవరకొండ" నటించిన
YOUTHFUL ENTERTAINER

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



A SANDEEP VANGA FILM

ARJUN REDDY

MUSIC RADHAN PRODUCER PRANAY VANGA DOP RAJ THOTA

శ్రీమయూరి

70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

లక్ష్మీకళ - మూసాపేట్
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
రాధిక ఎ/సి - కాప్రా
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా ఎ/సి - చింతల్
PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్

లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

KFC ENTERTAINMENT

కొలువుల భర్తీకి ఉద్యమిస్తాం

- మూడేళ్లలో 2లక్షల 50వేల ఖాళీలు
- భర్తీచేసింది కేవలం 15,500
- 21న ఢిల్లీలో ధర్నా
- సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి చాడ వెంకటర్‌రెడ్డి



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి చాడ వెంకటర్‌రెడ్డి

పాలమూరు: ప్రత్యేక రాష్ట్రంలో అన్ని శాఖల్లో కలిపి ఇప్పటివరకు 2లక్షల 50వేల ఖాళీలు ఉన్నాయని అందులో టీఆర్‌ఎస్ పాలకులు భర్తీ చేసింది కేవలం 15,500పోస్టులే అని సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకఋల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటివరకు కేవలం ప్రకటనలకే పరిమితమైందని ఆచరణలో చేసిందేమి లేదన్నారు. పోస్టుల భర్తీకి ఈ నెల 21న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపడతామని చెప్పారు. తొలి అసెంబ్లీ సమా వేశాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ సుమారు లక్షా ఏడు వేల పోస్టులు ఖాళీ ఉన్నట్లు ప్రకటిం చారు.. ఈ మూడేళ్లలో రిటైర్డ్ అయినవారు 60వేల మంది... ఆర్‌టీసీ, సింగరేణిలో 30వేలు, ఇతర పరిశ్రమల్లో 50వేల పోస్టులు ఖాళీ కాగా మొత్తం కలిపి రెండు లక్షల యాభైవేల పోస్టు లు ఖాళీ ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం నేటికి 49వేల పోస్టులకు భర్తీ చేసేందుకు క్లియరెXస ఇచ్చి అందులోని 15,500పోస్టులను మాత్రమే భర్తీ చేసిందన్నారు. ముఖ్యమంత్రి స్థాయి ప్రజాప్రతినిధి లోతుగా పరిశీలన చేయకుండానే ఒక నిర్ణయం తీసుకుంటారా...? అని ప్రశ్నించారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మి కుల క్రమబద్ధీకరణలో స్పష్టత లేదన్నారు. మనసుపెట్టి పాలనచేస్తే అన్ని పనులు సవ్యంగా అవుతాయి... మనసులేని పాలన రాష్ట్రంలో సాగుతోంద న్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం రీడిజైనX పేరుతో నీళ్ల లేనిచోట నిర్మాణించేయడమేమిటని ప్రశ్నించారు. డిండి, నక్కలగండి దగ్గర... జిల్లాల మధ్య నీళ్లపంచాయితీ పెట్టి ప్రభుత్వం పబ్బం గడుపుతోందన్నారు. భూముల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలోనే ఆంధ్రప్రదేశX కు ఒక చట్టం, తెలంగాణకు ఒక చట్టం ఉండేది... తెలంగాణ రాష్ట్రంలో నేటికి స్పష్టత రాలేదన్నారు. కేసీఆర్ మాట మాట్లాడితే ఇంచు భూమి లెక్క తప్పు ఉండరాదంటడు... ఏ భూమి లెక్క సరిగ్గా ఉందో చెప్పండని సవాల్ విసిరారు. మియాపూర్ భూముల కేసులో ఎవరిని వదలమన్నడు... నయీంకేసులో ఎంతటివారినైన వదిలిపెట్టమన్నారు తీరా చూస్తే అందరినీ వదిలిపెట్టి కేసును నీరుగార్చిండ్రు అన్నారు. ఇసుక మాఫియాలో నేరెళ్ల ఘటనపై నేటికి బాధితులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమిటని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అసహనం వ్యక్తం చేస్తున్నాడని తెలిపారు. ప్రజల సమస్యలను చెప్పుకోవటానికి దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ధర్నాచౌక్ ఉంది... తెలంగాణ రాష్ట్రంలోలేదన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఆంధ్రోళ్ల ఏజెంట్‌గా మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యవహరిస్తూ ఉద్యమకా రులపై దాడులు చేసిన తెలంగాణ మొదటి ద్రోహి జూపల్లేనని పార్టీ జిల్లా కార్యదర్శి కె.రామక్రిష్ణ అన్నారు. అసెంబ్లీసాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ డిండికి శ్రీశైలం నుండి ప్రత్యేకంగా ఎత్తిపోస్తామని ప్రకటించి నేడు ఏదుల రిజర్వాయర్ నుండి డిండికి నీటిని తరలిస్తామని చెప్పడం దారుణ మన్నారు. మళ్లీ పాలమూరు ప్రజలను కరువ కోరల్లోకి నెట్టేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోం దన్నారు. జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఫిబ్రవరి-2016న సీయం కేసీఆర్‌కు ఇచ్చిన లేఖను మరిచిపోయినారా..? అని ప్రశ్నించారు. కేఎల్ఐ పథకంలో లొసుగులు ఉన్నాయని గతం లోనే సీపీఐ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. సమావేశంలో ఏఐవైఎఫ్ పి.సురేష్, బి.బాలకిషX, చాంద్‌పాషా, నరేష్, రాంమో హX, ఖాజామైద్దీX, ఉమ్మర్, ఖాసీం, మనోహర్, రాజు, మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్యాయత్నంపై త్రిసభ్య కమిటీ విచారణ

- కలెక్టర్ ఆదేశాల మేరకు శేరిపల్లిలో పర్యటన



విద్యార్థులను విచారణ చేస్తున్న జిల్లా అధికారులు

శ్రీరంగాపురం: శేరిపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఆత్మహత్యాయత్నం సంఘటనపై శుక్రవారం త్రిసభ్య కమిటీ అధికారులు గ్రామం.. పాఠశాలలో విచారణ చేపట్టారు. కలెక్టర్ శ్వేతామహంతి ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి చంద్రయ్య, జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు, జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు పాఠశాలలో, గ్రామ ప్రజలతో విచారణ చేశారు. పాఠశాలలో తరగతి గదిలోని తోటి విద్యార్థులతో జిల్లా అధికారులు విద్యార్థులతో మమేకమై అన్ని విషయాలను ఆరా తీశారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీనివాసులును అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు గ్రామంలో విద్యార్థి ఇంటి వద్ద సమీప విద్యార్థులను అడిగి సమాచారం తెలుసుకున్నారు. 2 గంటల పాటు విచారణ చేశారు. కార్యక్రమం జరిగింది. ఆత్మహత్యాయత్నం చేసుకున్న విద్యార్థి ప్రస్తుతం మహబూబ్‌నగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. విచారణ నివేదికనుకలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. కాగా విద్యార్థి సంఘాల నాయకులైన రమేష్, అమర్‌రాజ్ పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య సంఘటన వాస్తవం, పరిస్థితులపై విచారణ చేయాలని జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీరంగాపురం, మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, శ్రీరంగాపూర్, పాన్‌గల్ మండల విద్యార్థి శాఖ అధికారులు జయరాములు, లక్ష్మణ్‌నాయక్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, వీఆర్‌వో భాస్కర్ గ్రామ కార్యదర్శి రాంబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విషజ్వరాలతో హేమాజిపూర్

బాలానగర్: బాలానగర్ మండల పరిధిలోని హేమాజిపూర్ గ్రామంలో గత నాలుగైదు రోజులుగా విషజ్వరాలు ప్రబ లాయి. దీంతో గ్రామంలో సుమారు 70 మందికి పైగా విషజ్వరాల బారిన పడ్డారు. దీంతో సర్పంచు మురళీదర్‌రెడ్డి జిల్లా వైద్యాధికారులకు సమాచారం అందిం చారు. వారు శుక్రవారం గ్రామంలో క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రజలు పరిశుభ్రత పాటించాలని, పౌష్టికాహారాన్ని భుజించాలని సూచించారు.

వర్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు





పేట బువ్వమ్మ దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

నారాయణపేట: వర్షం కోసం స్థానిక బువ్వమ్మ గుట్ట దర్గాతో పాటు ఈద్గా దగ్గర ముస్లింలు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బువ్వమ్మ గుట్ట దర్గా పీఠాధిపతి సయ్యద్‌గయాసుద్దీX ఖాద్రీ ఆధ్వర్యంలో మైనార్టీలు అధిక సంఖ్యలో పాల్గొని వర్షం కోసం ప్రత్యేక ప్రార్థ నలు చేశారు. ప్రస్తుతం సాగు చేసిన పంటలు వర్షాలులేక వాడుతుండతో తాగునీటి ఎద్దడిని అదిగ మించేందుకు వర్షాలు సంవృద్ధిగా కురువాలని అల్లా అనుగ్రహం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఆసీఫ్ ఫక్రోద్దీX, ఖయ్యూం, గౌసోద్దీX, షవాతX అలీ, ఫారుఖ్, మహ్మద్ తఖీ తదితరులు పాల్గొన్నారు.



మరికల్: వర్షాలు కురువాలని వీధి నాటకాలు ప్రదర్శించారు. కళాకారులు, గ్రామస్థులు వర్షాలు కురిసి గ్రామంలో పాడి పంటలో అందరు సుఖసంతోషాలతో జీవించాలని కోరారు.

క్లిక్..క్లిక్ దృశ్యం పదిలం





మహబూబ్‌నగర్: చిన్నారుల ఆటవిడుపు





తాడూరు సహపక్తిభోజనం చేస్తున్న కూలీలు



నాగర్‌కర్నూల్ కేసరి సముద్రంలో పిల్లల చేపల వేట



హన్వాడ మండంలో చెరువులో తామర పూవ్వులు

ఫొటో గ్రఫీ లేని పూర్వ కాలంలో రాజులు తమ ప్రతి బింబాలను చిత్రకారులతో వేయించుకునేవారు. అందమైన ప్రకృతి దృశ్యాలను తమ అంతఃపురంలో గీయించుకొనేవారు. ఆ కాలంలో చిత్రకారులను అపరబ్రహ్మలుగా భావించేవారు. కాలక్రమేణా ఫొటోగ్రఫీ అడుగు పెట్టింది. తొలిసారిగా పారిస్‌కు చెందిన జోసెఫ్‌మియాప్స్ లోహఫలకంపై చిత్రాన్ని గీయగా.. 1839లో మొట్టమొదటి సారిగా సర్‌జాన్ హెల్లర్ ఫొటోగ్రఫీని ఉపయోగించారు. 1941లో విలియం హెన్రీఫాక్స్ అనే వ్యక్తి ఫొటోగ్రఫీకి మూలమైన పాజిటివ్, నెగెటివ్ ఫిల్మ్‌లను కనుగొన్నాడు. మొదట సూర్య రష్మిని ఉపయోగించుకొని ఫొటోలను కడిగేవారు. కాల క్రమేణ విద్యుచ్ఛక్తి ద్వారా ఫొటోలను తీయడం, ప్రింట్‌చేయడం జరిగేది. 1980 దశకంలో కలర్ ఫొటోగ్రఫీ అందుబాటులోకి వచ్చింది. 21వ శతాబ్దంలో డిజిటల్ ఫొటోగ్రఫీ అడుగు పెట్టడంతో పెను మార్పులు సంభవించాయి. నేడు పప్రంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లాల్లో సేకరించిన దృశ్యాలు ఆంధ్రజ్యోతికి ప్రత్యేకం..





నాగర్‌కర్నూల్ కేసరి సముద్రంలో చేపలు పట్టేందుకు వల విసురుతున్న మత్స్యకారుడు



బురదనీటిలో పక్షుల ఆహారం కోసం అన్వేషణ





కోయిలకొండ: బొంగరం తిప్పుతూ..



మహబూబ్‌నగర్ : కొంగల ఆహార అన్వేషణ



మహబూబ్‌నగర్ ఈద్గా వద్ద సాయంత్రం వేళ



కోయిల్‌సాగర్ ప్రాజెక్టు




సంధ్యా సమయంలో భానుడు వర్ణాలు

- వందల ఏళ్లనాటి దృశ్యాలు శాశ్వతం
- నాడు సామాన్యులకు అందుబాటులో లేని వైనం
- నేడు ప్రతి ఒక్కరి చేతిలో సెల్ కెమెరా
- డిజిటల్ రాకతో సులువైన ఫొటోగ్రఫీ
- నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం




టంకర: నెమలి ఆటవిడుపు..




బిజినేపల్లిలో వరి నాట్లు వేస్తున్న కూలీలు




వనపర్తిలో...



మన్యంకొండపై సూర్యోదయ దృశ్యం



జూరాల డ్యాం వద్ద పశువుల కాపరిగా బాలుడు



లోయర్‌జూరాలలో వాటర్‌ఫాల్స్



ర్యాలంపాడు రిజర్వాయర్‌లో ఆహారం కోసం విదేశీ పక్షులు





బిజినేపల్లి మండలం లింగసానిపల్లి శివారులో వరి నాటేందుకు తీసుకెళ్తున్న నారు



చిన్నచింతకుంటలో గంగిరెద్దుల విన్యాసం



కోయిలకొండ కోట పచ్చదనం



మహబూబ్‌నగర్: వంటచేస్తున్న గిరిజన మహిళ



చెట్టుకు పట్టల గూళ్లు



నారుమడిలో రమణీమణులు